


మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు గారి మరణం బాధాకరం. ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయాలు. ఆయనలాంటి సీనియర్ నాయకుడిని కోల్పోవడం తెలుగు ప్రజలకు తీరని లోటు. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ




గురువారం 12.03.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 324 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

## మహిళల ఆత్మగౌరవంగా

# 'స్వయం బ్రాండ్'

### కౌలు రైతుల రుణాలకు నిబంధనలు అడ్డు కాకూడదు

### అవసరాలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ-వార్డుల్లో సిబ్బంది సర్దుబాటు

### 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అమూల్ బ్రాండ్ తరహాలోనే డ్వాక్రా ఉత్పత్తుల కోసం రూపొందించిన స్వయం బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న 6వ జిల్లాల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. తొలిరోజు చర్చలో భాగంగా వివిధ అంశాల్లో జరిగిన ప్రగతిని ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ అంశాల్లో కొన్ని కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయ సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేస్తున్నాం. దీని కోసం మహిళా దినోత్సవం రోజున లోగోను కూడా ఆవిష్కరించాం. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో... డ్వాక్రా ఉత్పత్తులకూ అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నాం. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఈ ఉత్పత్తుల మార్కెటింగ్ జరగాలి. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోంది... స్వయంలో డ్వాక్రా మహిళల భాగస్వామ్యం ఉంది. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉంది. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి.. ఆసక్తిగా ఉంటాయి.

మిగతా 2లో...




### ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

## ఏర్పాటు చేద్దాం

- ప్రజల ప్రాణాల పట్ల అలక్ష్యం వహించడం సరికాదు
- అధికారుల ఫీల్డ్ విజిట్లపై ప్రత్యేక పోర్టల్
- ప్రభుత్వం పని చేసేది పేదల కోసం... సంపన్నుల కోసం కాదు
- విద్యుత్ వినియోగదారులు... విద్యుత్ విక్రయదారులుగా మారేలా ప్రణాళిక
- ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేపట్టాలి... ప్రజల్లో అవగాహన పెంచాలి
- పంట కాల్వల పూడికతీత, చెరువుల లింకేజీకి 90 రోజుల యాక్షన్ ప్లాన్
- జల్ జీవన్ మిషన్ గడువు పెంచడం శుభ పరిణామం
- 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో


**మరిన్ని కథనాలు లోపలి పేజీల్లో**

### రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి



- ఈ నెల 13న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ
- విజయవాడలో రాష్ట్రస్థాయి జయంత్యోత్సవం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

### 2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా ఏపీ




- క్వాంటం వ్యాలీ ప్రపంచానికి ఆదర్శంగా నిలవబోతోంది
- రూ.55 లక్షల తలసరి ఆదాయ సాధన దిశగా ప్రయత్నాలు
- ప్రభుత్వ ఆశయాలు సాధనకు అధికారులు కృషి చేయాలి
- కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్

### రైతుల కోసం ఏఐ ఆగ్రోనమిస్ట్

- ఇప్పటికే 5.45లక్షల మంది రైతుల నమోదు
- రైతులంతా దీన్ని ఉపయోగించుకునేలా చూడాలి
- ఎల్‌నినో తీవ్రత పొంచి ఉంది
- జూన్-ఆగస్టు మధ్య సాధారణ స్థాయిని మించి ఎండలు
- ప్రభుత్వం తదనుగుణంగా సన్నద్ధంగా ఉంది
- జిల్లాల్లోనూ సమస్యలు రాకుండా చూడాలి
- వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్


### రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు

# ముందడుగు

- నేడు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రి లోకేష్ శంకుస్థాపన
- ప్రపంచంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ను అభివృద్ధి చేయనున్న సంస్థ
- మొదటి దశ లో రూ.45 కోట్ల పెట్టుబడి, 750 మందికిపైగా ఉద్యోగాల కల్పన



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడం పాటు దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగు పడింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వెలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద ప్రపంచంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు నేడు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ సెంటర్ ను ఏర్పాటుచేయనుంది. భారతదేశ సముద్ర, రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థలో ఈ ప్రాజెక్ట్ మైలురాయిగా నిలవనుంది. అధునాతన సముద్ర సాంకేతికతను ప్రోత్సహించడంతో పాటు మత్స్యరంగాన్ని బలోపేతం చేయనున్నారు. స్వయం ప్రతిపత్తి గల మారిటైం షిర్ యార్డ్ గా దీనిని అభివృద్ధి చేయనున్నారు. ఏపీ తీర ప్రాంతంలో ఇండస్ట్రియల్ అండ్ స్కిల్స్ ఎకోసిస్టమ్ ను ఈ ప్రాజెక్ట్ బలోపేతం చేస్తుంది. మెరుగైన తీర ప్రాంత నిఘాతో పాటు

మిగతా 3లో...



### ఏపీ వారసత్వ సంపదకు

## డిజిటల్ సొబగులు

- ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త శకం..ఏఐ హబ్‌గా ఆంధ్రప్రదేశ్
- సాంస్కృతిక పర్యాటకానికి సరికొత్త రూపు..ఏరోస్ ఇన్నోవేషన్‌తో 'కల్చరల్ ఏఐ' భాగస్వామ్యం
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కార్యాచరణ వెరసి గ్లోబల్ లీడర్‌గా ఏపీ టూరిజం ఎదిగేందుకు క్రమక్రమంగా అడుగులు పడుతున్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మిగతా 3లో...

**ప్రజల వద్దకు బడ్జెట్...**

## త్వరలో జిల్లాలో బడ్జెట్ సమావేశాలు

- ప్రజలకు బడ్జెట్ గురించి వివరించాలి
- రాబోయేది అసాధరణ వృద్ధి సంవత్సరం
- అధికారులు ద్విగిణీకృత ఉత్సాహంతో పనిచేయాలి
- కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసా ఖర్చు చేద్దాం
- అధికారులకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచన



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర బడ్జెట్‌ను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా ప్రభుత్వం కార్యక్రమం రూపొందిస్తోందని, త్వరలోనే జిల్లాల్లో బడ్జెట్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు బడ్జెట్ గురించి వివరిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాల గురించి అధికారులకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి దార్శినికత, సూచనలతో ఈ సారి ఆర్థిక శాఖ ఒక వినూత్న ఒరవడితో ముందుకెళుతోందని చెప్పారు. గతంలో మార్చి 31తేదీ వరకు కూడా బడ్జెట్ పూర్తీ చేసేవారు కారు, కానీ ఇప్పుడు 20 రోజులకంటే ముందే బడ్జెట్‌ను పూర్తి చేశాం. గత రెండు సంవత్సరాలు ప్రభుత్వం అనేక ఒడిదొడుకులను తట్టుకుని ముందుకెళ్లిందని, ఇప్పుడు రాష్ట్రం ఆర్థిక ప్రగతిలో దూసుకెళుతోందన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శనంలో రాష్ట్రం ఈ రోజు ఒక అసాధరణ వృద్ధి పథంవైపు పయనిస్తోందన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరం అసాధరణ వృద్ధి సంవత్సరం (ఇయర్ ఆఫ్ ఎక్స్ట్రార్డినరీ గ్రోత్)గా నిలవబోతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులంతా ద్విగిణీకృత ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

**కుటుంబ బడ్జెట్ లా రూపొందించాం** : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను ఈ సారి ఒక సామాన్యుడి ఇంటి బడ్జెట్ తరహాలో రూపొందించామన్నారు. తద్వారా బడ్జెట్‌ను

మిగతా 2లో...

### గల్ఫ్ ఉద్రిక్తతలపై ఆందోళన అవసరం లేదు



- రొయ్యల రైతులు పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు
- వదంతులను నమ్మకుండా శాస్త్రీయంగా అక్వాకల్చర్ కొనసాగించాలి
- షిప్పింగ్ కంటైనర్ల కొరతపై ప్రచారం అసత్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రొయ్యల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని

మిగతా 3లో...

### అనకాపల్లిలో జీరో వేస్ట్ రెసిడెన్షియల్ స్కూళ్లు



- చెత్తద్వారా సర్క్యులర్ ఎకానమీ
- కలెక్టరుకు సీఎం అభినందనలు
- రాష్ట్రమంతటా ఈ పద్ధతి అమలు చేయాలని ఆదేశం

3 లో

### ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక

- సందడి చేసిన మంత్రి నారా లోకేష్
- కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు ఇంట్లో విందు



**ఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్)** : ఢిల్లీ పర్యటనలో ఉన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. రామ్మోహన నాయుడు మాతృమూర్తి లోకేష్‌ను ఆశీర్వదించారు. రామన్న పిల్లలను ఎత్తుకున్న లోకేష్ వారితో సరదాగా మాట్లాడించారు. పెద్దమ్మ పురందరేశ్వరి ఆశీస్సులు తీసుకున్నారు. ఎంపీలందరినీ పేరుపేరునా పలకరిస్తూ సందడి చేశారు.



### మృతి చెందిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పెన్షనులే తొలగించాం



- 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో కేటాయించిన నిధులకు అదనంగా బేవరేజెస్ కార్పొరేషన్ నిధుల నుండి రూ. 11,140.46 కోట్ల ఖర్చు చేసిందన్న మంత్రి
- గత ప్రభుత్వంలో సిక్స్ స్టెప్ వ్యాలీడేషన్ పేరుతో 11 లక్షల పెన్షన్లను అన్యాయంగా తొలగించారు.
- గత ప్రభుత్వంలో 14.54 లక్షల మరణాలు,శాశ్వత వలసల కారణంగా పెన్షన్లు తొలగించింది. సగటున నెలకు 24,244 పెన్షన్లు తగ్గాయి.

3 లో

# రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మొట్టమొదటి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల(మొల్లమాంబ)జయంతిని ఈనెల 13న రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె వెల్లడించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించారన్నారు. మొల్ల రచించిన ఆ రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతిగాంచిందన్నారు. మొల్ల స్వస్థలం కడప జిల్లా గోపవరం గ్రామవాసి అని తెలిపారు. 16వ శతాబ్దానికి చెందిన మొల్ల సామాన్యమైన కుమ్మరి కుటుంబంలో జన్మించారన్నారు. తెలుగు సాహిత్యానికి మొల్ల చేసిన సేవలు అభినందనీయమన్నారు. మొల్ల రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో కూటమి ప్రభుత్వం పేర్కొందన్నారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

**మంత్రి సవితకు ఆహ్వానం :** ఈ నెల 13న మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి మొల్ల జయంతి కార్యక్రమంలో హాజరుకావాలంటూ రాష్ట్రబీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను రాష్ట్ర కుమ్మరి, శాలివాహన డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ ఆహ్వానించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఆయన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా ఏపీ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిఫలించేవిదంగా అధికారులు అంతా కలిసి పనిచేసి, కలిసి సాధించేలా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లు, అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలను జిల్లా కలెక్టర్లకు వివరించారు. ప్రభుత్వ విధానాలను మరింత మెరుగైన రీతిలో అమలు చేసేందుకు అధికారుల పనితీరు మదింపు వేసేందుకు ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి అధికార యంత్రంగం చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరముందని చెప్పారు. 2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా రాష్ట్రం పయనిస్తోందన్నారు. ప్రభుత్వ సేవల కోసం పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి మొబైల్ ఫోను ద్వారానే ప్రభుత్వ సేవలన్నీ పొందేలా ముఖ్యమంత్రి ఒక సదాశయంతో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చారన్నారు. దీన్ని ప్రజలంతా సమర్థవంతంగా ఉపయోగించుకునేలా, మనమిత్ర ఎక్కువగా వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెట్టబుడులు రావడానికి అవసరమైన సంస్కరణలు, చర్యలు, విధానాలను సమగ్రంగా అవలంభించాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సమర్థంగా అమలు చేయడం ద్వరానే ప్రజలకు ప్రయోజనాలు అందుతాయన్నారు. క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో కంప్యూటింగ్ రంగంలో అమరావతి దేశంలోనే అగ్రస్థానంలోనే నిలుస్తోందని చెప్పారు. క్వాంటం వ్యాలీ దేశానికి, ప్రపంచానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రూపొందించిన విధనాలు, లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసేలా ఈ కలెక్టర్ల సదస్సు ఉపకరిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్ని, నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేద్దామని తెలిపారు. పీపీపీ విధానంలో కూడా వివిధ ప్రాజెక్టులను అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిచేలా పనిచేద్దామన్నారు. ప్రైవేటు రంగాన్ని అనుమాన కోణంలో చూడవద్దని కోరుతున్నా, వారిని కూడా పాలనలో భాగస్వామ్యం చేసి, సత్ఫలితాలు సాధించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు.

# క్లీన్ హెల్త్ నగరంగా మార్చడమే లక్ష్యం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** స్వచ్ఛ సర్వేక్షణ్ లో ర్యాంక్ కోసం కృషి చేయడం అంటే నగరాన్ని క్లీన్, హెల్తీ నగరంగా తీర్చిదిద్దుకోవడమేనని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్రలో భాగంగా సాహస్, వాష్ స్వచ్ఛంద సంస్థలు బుధవారం గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ లోని డిఆర్ఎం కన్వెన్షన్ హాల్లో ప్రజారోగ్య విభాగ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో సాధించిన విజయాలను కొనసాగిస్తూ ఈ ఏడాది మరింత మెరుగైన స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకోవాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేసుకొని, ప్రతి వార్డ్ లో ప్రజలు సంతృప్తి చెందేలా పారిశుధ్య పనులు జరిగేలా శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యర్థాల విభజనపై ప్రజలకు అవగాహన కల్గించాలని, ప్రతి వార్డ్ లో ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఫంక్షనింగ్ లోకి తీసుకురావాలన్నారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర0 స్వచ్ఛాంధ్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటున్నారంటే స్వచ్ఛతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించవచ్చన్నారు. వార్డ్ కి ఒక క్లస్టర్ కంపోస్ట్ యూనిట్, మైక్రో ప్యాకెట్ లో 50 ఇళ్లల్లో హోమ్ కంపోస్ట్ తయారీ జరగాలన్నారు. వార్డ్ లలో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ వ్యర్థాల సేకరణ పాయింట్స్ ని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా తెలియచేయాలన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉండడానికి వీలు లేదని, రోడ్లు, డ్రైన్లలో వ్యర్థాలు వేసే వారిపై అపరాధ రుసుం విధించాలన్నారు. డ్రైన్లలో ఏర్పాటు చేస్తున్న గ్రిల్ దగ్గర ప్రతి రోజు వ్యర్థాలను తొలగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన సాహస్, వాష్ స్వచ్ఛంద సంస్థలు 3 రోజుల పాటు గుంటూరు నగరంలోని ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు స్వచ్ఛ సర్వేక్షణ్ లోని ప్రధాన ఇండికేటర్లపై అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, సాహస్, వాష్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవంగా ‘స్వయం బ్రాండ్’

(మొదటి పేజీ తరువాయి)

ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుంది. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుంది. గ్లోబల్ మార్కెట్టుకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలి. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటి, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలి. 28 జిల్లాలు... 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలి. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకం.” అని సీఎం వెల్లడించారు.

**జిల్లా స్థాయిలో ఆర్టీజీఎస్ కేంద్రాలు :** “జిల్లా స్థాయిలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని ఉద్యోగుల పని తీరును విశ్లేషించుకోవాలి. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగానికీ కంప్యూటర్ అవగాహన తప్పనిసరి అర్హతగా చేర్చేలా సాధారణ పరిపాలన శాఖ చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాల్లో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా సిబ్బంది ఉద్యోగుల సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చు. ప్రణాళికా విభాగం ఆన్ లైన్ కోర్సులు తీసుకువచ్చినా ప్రాక్టికల్ నాలెడ్జి వచ్చేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులకు రుణాలివ్వడానికి అడ్డంకిగా ఎలాంటి నిబంధనలు ఉండకూడదు. ఏమైనా నిబంధనలు ఉంటే వాటిపై చర్చించి తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయాన్ని రీఓరియంట్ చేయాలి. వ్యవసాయంతో పాటు... ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులు మళ్లాలి. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల్లో మహిళా పోలీసుల సేవలను ఎవరూ వినియోగించుకోవటం లేదు. వారి సేవలను అవసరమున్న



శాఖలు వినియోగించుకోవాలి. ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ శాఖలకు ఎక్కువగా అవసరం ఉన్నట్టుగా చెబుతున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా.. ఆ మేరకు సర్దుబాటు చేసుకునేలా కలెక్టర్లకు అధికారాలిస్తున్నాం. స్వర్ణవార్డు, గ్రామ సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాదు.. అవసరానికి అనుగుణంగానే జరగాలి.. రేషనలైజేషన్ ప్రకారమే ఈ బదిలీలు జరగాలి.”అని సీఎం ఆదేశించారు.

**రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టాలి :** “రైల్వే ప్రాజెక్టుల పరంగా నిధులకు సమస్య లేదు. ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకూ 4 లేన్ల మార్గం చేస్తున్నారు. అన్ని రైల్వే స్టేషన్లనూ ఆధునీకరించే ప్రక్రియను రైల్వే శాఖ చేపట్టింది. దీనిని అందిపుచ్చుకోవాలి. రైల్వే క్రాసింగ్స్ 1137కు పైగా ఉన్నాయి. ఇక్కడ =ాదీ, =ఖదీలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. లాజిస్టిక్స్ పార్కులను రైల్వే లైన్లకు అనుసంధానించండి. తక్కువ వ్యయంతో రవాణాకు ఆస్కారం ఉంది. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. విద్యుత్ కొనుగోలు వ్యయంపై ప్రత్యేంగా ఫోకస్ పెట్టాలి. దేశంలో ఎక్కడా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన పరిస్థితి లేదు.. కానీ మనం ఆ దిశగా ఇప్పటికే అడుగులు వేశాం. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉద్యోగాల కల్పించడంతోపాటు.. మిగతా వారికి స్ఫూర్తిని ఇచ్చేలా ఆ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా బాధ్యత తీసుకుని విస్తృతంగా ప్రచారం చేపట్టాలి. నైపుణ్యం, కౌశలం పోర్టల్ ద్వారా ఉద్యోగాలు, నైపుణ్య కల్పనపై ప్రత్యేక దృష్టిసారించాలి. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యం కల్పించే విషయంలో ఒకే తరహా విధానాన్ని అనుసరించాలి. ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి అంశాలను కూడా ప్రాధాన్యతగా చేపట్టాలి. లాజిస్టిక్స్ డెవలప్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలి. లాజిస్టిక్స్ ప్రాజెక్టుల్లో భాగంగా పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పారిశ్రామిక టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలి. ఎంఎస్ఎంఈ విధానం కింద లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఒక్కో జిల్లాలో 5 ఎకరాల్లో హెలీపోర్టులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి, కేంద్రం దీనికి నిధులు ఇస్తుంది. ఆయా జిల్లాల్లో ముఖ్యమైన పట్టణాలు, ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేస్తే ప్రయోజనం కలుగుతుంది.”అని సీఎం సూచించారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల సాధనలో పోటీ పడాలి :** “కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించింది. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను సాధించటంలో రాష్ట్రంలోని పట్టణాలు, నగరాలు ఒకదానికి ఒకటి పోటీ పడాలి. శానిటేషన్ నిర్వహణపై ప్రజల్లో కూడా విస్తృత అవగాహన కల్పించాలి. ప్రమాణాలకు అనుగుణంగా పట్టణ, నగర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా ప్రయత్నం చేయాలి. గ్రామాల్లోనూ పరిశుభ్రతపై అంతా దృష్టి సారించాలి. పరిశుభ్రంగా ఉండాలన్నది మన సంస్కృతిలో భాగం, ఆరోగ్య పరంగానూ శుభ్రత అనేది కీలకమైన అంశం. స్మార్ట్ హెల్త్ కేర్, వ్యవసాయంలో సాంకేతికత, విద్య, డిజిటల్ గవర్నెన్సు రంగాల్లో డీప్ టెక్ వినియోగం పెరగాలి. ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ, రోబోటిక్స్ లాంటి టెక్నాలజీల వినియోగాన్ని పెంచితే వేగంగా, తక్కువ వ్యయంతోనే ఫలితాలు అందుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయంలో సాంకేతికత వినియోగం పెరగాలి. అగ్రిటెక్ సహా ఏఐ అగ్రానమిస్ట్ అంశాన్ని ‘రైతన్నా మీకోసం’ కార్యక్రమంలో ప్రతీ ఇంటింటికీ తీసుకెళ్లాలి. రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రతీ నెలలో 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో చేపట్టాలి. పంటల్లో యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ప్రోత్సాహకంగా రైతులకు ఉచితంగా నానో యూరియా ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలి. రైతులకు నానో యూరియా ఉచిత సరఫరాపై కేంద్రంతో సంప్రదింపులు జరపాలి”అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.

# రైతుల కోసం ఏఐ ఆగ్రోనమిస్ట్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రైతులకు బహుళ ప్రయోజనకరంగా ఉండేలా ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ఏఐ ఆగ్రోనమిస్ట్ యాప్ తీసుకొచ్చిందని, దీన్ని రైతులందరూ తప్పనిసరిగా ఉపయోగించుకునేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన వ్యవసాయరంగ ప్రగతి గురించి వివరించారు. ఏఐ ఆగ్రోనమిస్ట్‌ను ఇప్పటికే రాష్ట్రంలో 5.45 లక్షల మంది రైతులు నమోదు చేసుకుని, ఉపయోగిస్తున్నారని తెలిపారు. జిల్లాల్లో ఈ ఏఐ ఆగ్రోనమిస్ట్ యాప్ గురించి రైతుల్లో అవగాహన కల్పించి ప్రతి రైతూ దీన్ని ఉపయోగించుకునేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఈ యాప్ ద్వారా తాము వేసే పంటలకు సంబంధించి సలహాలు, సూచనలు, మార్కెట్ ధరలు, రైతులకు ప్రభుత్వం నుంచి అందే లబ్ది, పంటలకు సోకే తెగుళ్ళు, పురుగుల గురించి ముందస్తు సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు. ఆర్ ఎస్ కే అధికారులకు కూడా ఇదే తరహాలో ప్రత్యేక



యాప్‌ను రూపొందించామన్నారు. రాష్ట్రంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సంస్థ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాల్లో నిర్వహించే రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఈ యాప్ ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించి రైతులంతా ఏఐ ఆగ్రోనమిస్ట్ యాప్‌ను తప్పకుండా ఉపకయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఎల్‌నినో తీవ్రత పొంచి ఉంది :** రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్రత ప్రభావం ఈ సారి ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. జూన్-ఆగస్టు మధ్య సాధారణ స్థాయిని మించి గరిష్టంగా ఎండలు కాసే సేచనలు కనిపిస్తున్నాయి. వర్షాభావ పరిస్థితులు కూడా కనిపించే సూచనలున్నాయన్నారు. అయితే రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కొత్త కాదని, గతంలో 2015, 2016, 2018లోనూ వచ్చిందన్నారు. జులైలో తక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఎల్‌నినో తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే ప్రభుత్వం అన్ని రకాలుగా సన్నద్ధం అవుతోందని, జిల్లాల్లో కలెక్టర్లు కూడా దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రజల వద్దకు బడ్జెట్...
# త్వరలో జిల్లాలో బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

సామాన్యుడి చెంతకు తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. బడ్జెట్ మీటింగులు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఈ కార్యక్రమానికి సంబంధించి తేదీలు ఖరారు చేస్తామన్నారు. ఆ ప్రకారం జిల్లాల్లో బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ లోపు ఆయా జిల్లాల వారీగా బడ్జెట్ కేటాయింపులు ఖర్చు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ బడ్జెట్‌లో జిల్లాల వారీగా కూడా ఆయా శాఖల ఉన్నతాధికారులు బడ్జెట్ కేటాయింపులు కూడా పూర్తి చేయాలన్నారు. తద్వారా బడ్జెట్ గురించి ఆ జిల్లాల్లో ప్రజలకు వివరించడానికి వీలవుతుందన్నారు.

**కేంద్రం నిధులు ప్రతి పైసా ఖర్చు చేయాలి :** కేంద్రం నుంచి వచ్చే నిధుల్లో ప్రతి పైసా కూడా ఖర్చు చేయాలని మంత్రి పయ్యావుల అధికారులను కోరారు. కేంద్రం నుంచి వివిధ పథకాలు, కార్యక్రమాలకు కోసం వచ్చే నిధుల్లో ప్రతి పైసా ఖర్చు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయితే కొన్ని చోట్ల కాస్తంత నిర్లిప్తత కనిపిస్తోందన్నారు. అలా కాకుండా కేటాయించిన ప్రతి రూపాయిని కూడా వృథా కాకుండా సమర్థంగా ఖర్చు చేయాలన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు ఏఏ శాఖలో ఎక్కడెక్కడ ఖర్చు చేయడం లేదో వాటిని గుర్తించి వాటిని ఖర్చు చేయడానికి అమిత ప్రాధాన్యం ఇవ్వాలని ఆ దిశగా ఆయా శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంలో మొత్తం వ్యయాన్ని ఖర్చు చేయాలనేదే లక్ష్యంగా పనిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనకు పది సూత్రాల కార్యక్రమం లక్ష్యాలు సాధించే దిశగా అధికారులు పనిచేయాలని, జఔెటటఎస్డీపీ లక్ష్యాలు సాధించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు.

# ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దాం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న తరహాలోనే.. వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా అలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ క్రమంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రకటించారు. రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ప్రచారం కల్పించాలని.. అలాగే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఇదే సందర్భంగా ఇటీవల జరిగిన వివిధ ఘటనలపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లు, శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనల్లో అధికార యంత్రాంగం అలక్ష్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిలియనీర్ల కోసం పని చేయడం లేదని.. పేదల కోసం పని చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...”ప్రతీ మూడు నెలలకూ పాలనా అంశాలపై సమీక్ష చేసుకుని ముందుకు వెళ్తున్నాం. ఉన్న పరిమిత వనరులతోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్సు చేస్తున్నాం. గతంలో కార్యాలయాల్లో కూర్చుని ఫైల్స్ రాసే పరిస్థితి నుంచి వర్చువల్ పని విధానాన్ని తీసుకువచ్చాం. గడచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకువచ్చాం. ప్రభుత్వం తెచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. వీటి అమలులో ఉదాసీనత వద్దు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా తెచ్చిన 10 సూత్రాలు అమలు చేస్తే సుపరిపాలన అందించేందుకు వీలవుతుంది. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాటు కూడా దొర్లకుండా పారదర్శకంగా అమలు చేయాలి. 13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. కేంద్రం ఇచ్చే వాటితో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్ము జమ చేస్తుంది. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దాం. ప్రజల్లోకి వెళ్లి... ఈ పథకం గురించి చెప్పాలి.. డబ్బులు విడుదల చేస్తున్నామని



వివరించాలి. ఖరీఫ్ సాగు కోసం మే 15 తేదీన నీటిని విడుదల చేస్తున్నాం. సీజన్లో ముందుగానే నీరు ఇస్తాం. మే 15 నుంచే సాగుకు సిద్దం అవుదాం. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతీ వ్యవసాయ దారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలి”అని ముఖ్యమంత్రి సూచించారు.

**భూ వివాదాలు లేకుంటే 70 శాతం సమస్యలు తీరినట్టే... :** “ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తాం. జూన్ నెలలో మరికొన్ని ఇళ్లను లబ్దిదారులకు ఇస్తాం. ఇల్లు, ఇంటి జాగా కూడా మూడేళ్లలో ఇవ్వాల్సి ఉంది. ఇంద్ర ధనస్సు పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మరికొన్ని కార్యక్రమాలు అమలు చేయబోతున్నాం. గత పాలనలో ట్రూ ఆప్ పేరిట విద్యుత్ చార్జీల భారం వేశారు. తొలిసారి ట్రూ డౌన్ చేశాం. రూ.4,600 కోట్ల భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఏడాది 39 పైసల మేర విద్యుత్ కొనుగోలు ధర తగ్గిస్తాం. కుసుమ్ కింద 3 లక్షల పంప్ సెట్లు ఇస్తున్నాం. సబ్ స్టేషన్ యూనిట్ గా మైక్రో గ్రిడ్ ఏర్పాటుతో పాటు ప్రోజ్యూమర్ కాన్సెప్టును సమర్ధంగా అమలు చేయాలి. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలి. విద్యుత్ వినియోగదారులు.. విక్రయదారులుగా మార్చేలా రూపొందించిన ప్రణాళికను సక్సెస్ చేయాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్లను తయారు చేశాం. వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ఏర్పాటు చేసుకునేలా లక్ష్యంగా పెట్టుకుందాం. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశం. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గడచిన రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయి. ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ 90 రోజుల పాటు నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలి. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయి. వచ్చే ఆర్ధిక సంవత్సరంలో సాగు సీజన్ ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నాం. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుంది. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తాం. 30 ఏళ్ల క్రితం నేనే శంకుస్థాపన చేశాను. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలి. పిటిషన్ కల్చర్ ను తగ్గించేలా చర్యలు చేపట్టాలి. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయి. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలి. అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలి. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయి.”అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజల ప్రాణాల పట్ల ఉదాసీనత ఉంటే సహించం :** “శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం కల్తీ పాలు, వేట్లపాలెం బాణసంచా లాంటి ఘటనలు బాధాకరం. ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా ఎవరు వ్యవహరించినా కఠినంగా ఉంటాం. స్వార్ధపరుల చేతుల్లోకి పరిస్థితులు వెళ్లడానికి వీల్లేదు. నీరు కలుషితం, పాలు కల్తీ అవుతుంటే ఆయా విభాగాలు ఏం చేస్తున్నాయి...? బాణా సంచా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారు..? కలెక్టర్లు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలి. దీనిపై పోర్టల్ తయారు చేసి ఆన్ లైన్ లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలి. క్షేత్ర స్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లే... ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం పని చేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. సంజీవని ప్రాజెక్టును సమర్ధంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు స్క్రీనింగ్ లో తేలింది. ప్రతీ ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించాలి. గత పాలకులు చేసిన తప్పు వల్ల జేజేఎం కింద నిధులు కోల్పోయాం. శాశ్వత పరిష్కారంగా ప్రాజెక్టులు పూర్తి చేసి ఉండాల్సింది. జేజేఎం కింద కేవలం రూ. 2 వేల కోట్ల నిధులను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఈ ప్రాజెక్టును కొనసాగించాలని కేంద్రాన్ని కోరాం. పాత స్కీంను రూ. 28 వేల కోట్లను ఖర్చు చేసేలా 2028 వరకూ పొడిగించారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు ఇచ్చేలా కనెక్టు చేయాలి. స్థానిక నీటి వనరుల నుంచి నీటిని అందించేలా చూడాలి. 2 ఏళ్లలో జేజేఎం పథకాన్ని పూర్తి చేసుకుని ప్రతీ ఇంటికీ కుళాయి ఇవ్వండి. పైప్ లైను వేయడం కోసం రోడ్లను తవ్వేసి మళ్లీ సరి చేయకుండా వదిలేస్తున్నారు. ఈ విషయంలో ఖచ్చితంగా ఉండాల్సిందే. మేజిక్ డ్రెయిన్లను కూడా వేగంగా చేయండి. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు కూడా అమల్లోకి వస్తున్నాయి. ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ మార్చి 15కు ప్రారంభం అవుతుంది. కనీసం 50 మున్సిపాలిటీలకు అవార్డులు రావాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు.. పరిసరాలను అందంగా తీర్చిదిద్దాలి. అమరావతి ప్రాంతంలో ఇరువైపులా చెట్లు, పూలతో రోడ్లు అత్యంత రమణీయంగా ఉన్నాయి. ఇతర ప్రాంతాలు కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలి.”అని సీఎం చంద్రబాబు సూచించారు.

**ఈ నెల 23వ తేదీన ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన :** “పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ. డేటా డ్రివెన్ గవర్నెన్సు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలి. డిజిటల్ లిటరసీని పెంచేలా ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకుందాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోండి. సెప్టెంబరులో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరి ముందు పెడతామని చెప్పాం. దానికి అనుగుణంగా కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ అయ్యే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలి. మార్చి 23వ తేదీన ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును శంకుస్థాపన చేయబోతున్నాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయి. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించాం. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలి. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్ధంగా వెళ్లాలి. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీపై చర్చ జరగాలి. పీ4 కూడా ఓ గేమ్ చేంజర్. ఇది టేకాఫ్ కావడానికి కొంత సమయం పడుతుంది కానీ మంచి ప్రయోజనాలు వస్తాయి. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలి. 2047కి రూ. 55 లక్షల తలసరి ఆదాయం వచ్చేలా చూడాలి. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

తీర ప్రాంత భద్రత, రక్షణ సంసిద్ధతకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దనున్నారు. దేశీయంగా రక్షణ రంగ సాంకేతికత అభివృద్ధికి ఈ కేంద్రం మద్దతుగా నిలవనుంది.

**మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి, 750 మందికి పైగా ఉద్యోగాల కల్పన** : అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు సాగర్ ఢిఫెన్స్ సంస్థ మొదటి దశ లో రూ.45 కోట్ల పెట్టుబడి తద్వారా 750 మందికిపైగా ఉద్యోగాల కల్పన జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద మొదటి దశ కింద 29.58 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉంది. 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ కేంద్రం ద్వారా షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్ మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు 750 కు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అన్ మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికిల్స్ రంగంలో పేరుగాంచింది. ఈ సంస్థ భారత నౌకాదళం, ఐడెక్స్(అణజుశ), ఇతర భద్రతా సంస్థలతో కలిసి పనిచేస్తోంది. అటానమస్ మారిటైం షిప్ యార్డ్ అత్యాధునిక పారిశ్రామిక సదుపాయం. ఇది మానవ రహిత, స్వయంప్రతిపత్తి కలిగిన ఉపరితల, నీటి అడుగున నౌకల నిర్మాణం, ఏకీకరణ పరీక్ష, అలాటే వాటి లైఫ్ సైకిల్ సపోర్ట్ కోసం రూపొందుతుంది. ఇందులో ఇంటిలిజెంట్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేస్తారు. ఆధునిక నౌకాదళ కార్యకలాపాలకు షిప్ యార్డ్ కీలకం కానుంది. ఈ ప్రాజెక్ట్ బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్ ను బలోపేతం చేయడంతో పాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్ గా నిలపనుంది.

## అనకాపల్లిలో జీరో వేస్ట్ రెసిడెన్షియల్ స్కూళ్లు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లను జీరోవేస్ట్ స్కూళ్లుగా మార్చుతూ ఆ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా అధికారులు చేసిన వినూత్న ప్రయత్నం జిల్లా కలెక్టర్ల సదస్సు దృష్టిని ఆకర్షించింది. జిల్లాలో 114 సంస్థల్లో చెత్త, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా కలెక్టర్ వినూత్నంగా వ్యవహరించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తూ అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆ దిశగా ఈ విద్యా సంస్థల్లో ఉన్న చదువుతున్న విద్యార్థులు ఈ చెత్తను పొడి చెత్త, తడి చెత్త వేరు చేసి పారేసేలా వారిలో చైతన్యం కల్పించారు. తడి చెత్తను కంపోస్టుగా తయారు చేయడానికి ఆయా స్కూల పరిధిలో ప్రత్యేకంగా గుంత తవ్వి అందులో వేశారు. ఈ చెత్తను కంపోస్టుగా తయారు చేయడానికి ప్రత్యేకంగా గుంతలు తవ్వి వాటిని రైతులకు ఉపయోగపడే ఎరువుగా తయారు చేస్తున్నారు. హాస్టళ్ల నుంచి వృధాగా వెళ్లే నీరులో హానికరం కాని నీరు, హానికర నీరు అని రెండుగా విడదీసి, అవి బయటకు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పొడి చెత్తను రీసైక్లింగ్ కోసం ఆయా పరిధిలోని స్వర్ణ సచివాలయానికి అందజేశారు. మురికి నీరును మున్సిపల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటుకు పంపేలా ఏర్పాటు చేశారు. 114 స్కూళ్లలో 24,775 మంది విద్యార్థులకు ఇది లబ్ది కలిగింది. ఈ సంస్థల నుంచి ప్రతి నెలా 57.1 టన్నుల తడి చెత్త, 24.5 టన్నుల పొడి చెత్త పొగవుతోంది. ఈ చెత్తద్వారా హాస్టళ్లకు ప్రతి నెలా రూ.2.17 లక్షల ఆదాయం సమకూరుతోందని అనకాప్లి జిల్లా కలెక్టరు వివరించారు.

**సీఎం అభినందనలు** : జీరో వేస్ట్ సంస్థలుగా జిల్లాలో రెసిడెన్షియల్ స్కూళ్లను మార్చుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ చేసిన ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.. ఈ మోడల్‌ను అన్ని జిల్లాల కలెక్టర్లు అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఒక మంచి పేరు సూచించాలన్నారు. కేవలం ఇంతటితో ఆగకుండా అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో వారి అవసరాలకు సరిపడేలా కూరగాయలు పండించేలా తోటలు సాగు కూడా చేపట్టాలని. తద్వారా కూరగాయల అవసరాల్లో సమృద్ధి సాధించవచ్చన్నారు. ఈ దిశగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు

# అన్నమయ్య 'జలధార' అందరికీ ఆదర్శ ధార!

- కరవు నేల జలసిరులు కురిపించిన కలెక్టర్
- జిల్లాలో అంతర్గత కాలువల అనుసంధానం
- వట్టిపోయిన చెరువులకు జలకళ
- 5 నెలల్లో 8.59 మీటర్ల భూగర్భజల మట్టం పెరుగుదల
- కలెక్టర్ల సదస్సులో ఆదర్శపాఠంగా నిలిచిన అన్నమయ్య జిల్లా భగీరథ ప్రయత్నం
- పులకించిన ముఖ్యమంత్రి
- రాష్ట్రమంతటా జలధార అమలుకు ఆదేశం
- కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు సీఎం ప్రశంసల జల్లు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అన్నమయ్య జిల్లా.. సీమ కరువు జిల్లాలో అత్యంత కరువు ప్రభావిత జిల్లాల్లో ఒక్కటి. వార్షిక వర్షపాతం 743 సెంటీమీటర్లే. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగు విస్తీర్ణం తగ్గిపోతోంది. అలాంటి కరవు నేలపై ఆ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు ప్రధానంగా పలుకరించిన సమస్య నీటి సమస్య. ఈ సమస్యకు ఎలాగైనా చరమగీతం పాడాలని కలెక్టర్ వినూత్నంగా ఆలోచించారు. ఇది కరవు ప్రాంతమే అయినప్పటికీ ఉన్న నీటి వనరులు ఎందుకు పనికిరాకుండాపోయాయి అని ఆలోచించారు. జిల్లాలోని చెరువులు, కుంటులకు నీటి ప్రవాహాన్ని తీసుకొచ్చే కాలువలు కొన్ని చోట్ల పూడిపోవడం, కొన్ని చోట్ల పాడైపోవడం లాంటివి ఉన్నాయి. అంతేకాదు ఏ కాలువకు ఆ కాలువ విడిగా ఉండిపోయాయి. చెరువకు చెరువుకు మధ్య కాలువలకు కాలువలకు మధ్య అనుసధానం లేకపోవడంతో వర్షం పడినా నీరు వృథాగా నేలపాలై, జిల్లాలో కరవు పరిస్థితులు నెలకొంటున్న విషయాన్ని గమనించారు. జిల్లాలోని అన్ని నీటి ప్రవాహ కాలువలను అంతర్గతంగా అనుసంధాన కార్యక్రమానికి నడుంబిగించారు. యంత్రాంగాన్ని సమైఖ్యంగా ముందకు నడిపించారు. గ్రామాల్లో ప్రజలను కలిసి వారి భాగస్వామ్యం,వారికున్న స్థానిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, అధికారులు, ప్రజలు మమేకమై యుద్ద ప్రాతిపదికన

కాలువల అనుసంధానం చేశారు. ఆయా ఊర్లో అక్కడి చెరువు ఎందుకు ఎండిపోయింది, గతంలో ఆ చెరువుకు ఎక్కడి నుంచి నీళ్లు వచ్చేవి, ఇప్పుడు ఎందుఎకు రాలేదు అనేది స్థానికుల నుంచే సమాచారం తెలుసుకున్నారు. స్థానికులు, అధికారుల సహకారంతో ఆ చెరువకు గతంలో లాగా నీటి ప్రవాహం వచ్చి చేరేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి మండలానికి ఒక అధికారిని బాధ్యులుగా నియమించి ఆ మండలంలో నీటి వనరుల సద్వినియోగం చేసుకునే బాధ్యతలను ఆ అధికారికి కట్టబెట్టారు. ప్రతి కుంటకు నీరు వచ్చి చేరేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ఫలితంగా చెరువులు, కుంటల్లో సమృద్ధిగా నీరుండేలా సాధించడంలో జిల్లా యంత్రాంగం విజయం సాధించింది. ఈ భగీరథ ప్రయత్నానికి జలధార అని పేరు పెట్టి యంత్రాంగం ముందుకు వెళ్లింది. అధికారులు, ప్రజలు అందరూ భాగస్వామ్యమై, శాఖలమధ్య అనుసంధానం సమన్వయంతో విజయవంతంగా చేపట్టారు. ప్రస్తుతం జిల్లాలో నీరులేని చెరువు కుంటలు లేని స్థితి సాధించారు. జిల్లా యంత్రాంగం చేసిన ప్రయత్నాలకు మొంథా తుపాను కూడా కలిసొచ్చింది. వీరు ముందుగానే ఈ పనులు చేసుకోవడంతో మొంథా తపానుతో వర్షపు నీరుతో కుంటలన్నీ నిండిపోయాయి.

**అట్టడుగు నుంచి అగ్రస్థానానికి** : నీటి నిర్వహణలో అట్టడుగున 25వ స్థానంలో ఉన్న అన్నమయ్య జిల్లా ఇప్పుడు జలధార కార్యక్రమంలో అగ్రస్థానాల్లోకి ఎగబాకింది. జలధార కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిరుపయోగంగా మారిన జల వనరులు, కాలువలు, కుంటలను బాగు చేయడంతో నీటి లభ్యత పెరిగింది. ఫలితంగా జిల్లాలో భూగర్భజల మట్టాలు కూడా గణనీయంగా పెరిగాయి. 2025 ఆగస్టులో 14.45 మీటర్ల మట్టంలో ఉన్న భూగర్భ జలాలు అదే ఏడాది డిసెంబరు నెలకు 5.86 మీటర్ల మట్టానికి చేరుకున్నాయి. భూగర్భ జలాల మట్టం పెరగడంతో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. పచ్చదనం పెరిగింది. ఫలితంగా జిల్లా స్థూల విలువ జోడింపు (జీవీఏ) కూడా పెరిగింది.

**రాష్ట్రమంతటా జలధార : సీఎం** : అన్నమయ్య జిల్లా చేపట్టిన జలధార కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో జలధార విజయగాథను జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా అధికారుల కృషి చూసి ముఖ్యమంత్రి పులకించిపోయారు. మంచి ప్రయత్నం చేశారు. ఎక్సలెంట్, ఇదో క క్లియర్ కేస్ స్టడీ, దీన్ని అందరూ అందిపుచ్చుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అన్నమయ్య జిల్లా అత్యంత కరవు ప్రాంతాల్లో ఒకటని, అలాంటి చోట జిల్లా కలెక్టర్, అధికారులు వినూత్నంగా ఆలోచించి చేసిన చిన్న ప్రయత్నం పెద్ద ఫలితం ఇస్తోందని అభినందించారు. జలధారను అదే పేరుతో అడాప్ట్ చేసుకుంటున్నామని, రాష్ట్రమంతటా ఈ జలధార కార్యక్రమానికి అమలు చేస్తున్నట్లు సభలో ముఖ్యమంత్రి ప్రకటించారు. 90 రోజుల పాటు లేదా రాబోయే వర్షాకాలం వరకు అన్ని జిల్లాల్లో జలధార కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తద్వారా నీటిని సమర్థంగా నిర్వహించుకోగలుగుతామన్నారు. తాను పట్టిసీమ ప్రాజెక్టుద్వారా 100 టీఎంసీల నీరు కృష్ణా డెల్టా ప్రాంతాలకు తీసుకొచ్చానని, తద్వారా శ్రీశైలం నుంచి నీరు రాయలసీమకు మళ్లించడం వీలైందని, దాంతో రాయలసీమంలో రూపురేఖలే మారిపోతున్నాయని చెప్పారు. ఇదే తరహాలో అన్నయ్య జిల్లాలో స్థానికంగా ఉన్న కాలువల అనుసంధానం విజయవంతంగా, తక్కువ ఖర్చుతో చేయడం అభినందనీయమన్నారు.

# గల్ఫ్ ఉద్రిక్తతలపై ఆందోళన అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ కో-వైస్ ఛైర్మన్, నాన్-అఫీషియల్ కమిటీ సభ్యులు, అక్వాకల్చర్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియా లో వచ్చిన వార్తలు, మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు మన దేశ సముద్ర ఆహార ఎగుమతులపై చూపే ప్రభావం గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మధ్యప్రాచ్య (గల్ఫ్) ప్రాంతంలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా మీడియాలో వచ్చిన వార్తల వల్ల కొంతమంది ఆక్వా రైతుల్లో ఆందోళన నెలకొన్నట్లు తెలిపారు. సముద్ర ఆహార ఎగుమతులపై ప్రభావం ఉంటుందనే భయంతో ముందస్తు లేదా పానిక్ హార్వెస్టింగ్ చేయడం సరికాదని రైతులకు సూచించారు. భారతదేశం నుండి జరిగే మొత్తం సముద్ర ఆహార ఎగుమతుల్లో మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లేది కేవలం 3,4 శాతం మాత్రమేనని, అది కూడా ప్రధానంగా హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుందని తెలిపారు. ఇతర దేశాలకు యూరోపియన్ యూనియన్ , అమెరికా, జపాన్, చైనా వంటి దేశాలకు వెళ్లే సముద్ర ఆహార కంటైనర్లు రెడ్ సీ సూయెజ్ కాలువ మార్గం, కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం, చైనా సముద్ర మార్గం ద్వారా నిర్బంధం లేకుండా కొనసాగుతున్నాయని చెప్పారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితులు భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

**అమెరికా టారిఫ్‌లతో పోటీ సామర్థ్యంపై ప్రభావం లేదు** : అమెరికా మార్కెట్‌లో డిమాండ్ 2026 మార్చి నెలాఖరుకు మెరుగుపడే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా సీ ఫుడ్ ఎక్స్పో నార్త్ అమెరికా (మార్చి 15-17, 2026, బోస్టన్, అమెరికా) అనంతరం డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అమెరికా మార్కెట్‌లో సాధారణంగా 50 మరియు 60 కౌంట్ రొయ్యలకు మంచి డిమాండ్ ఉంటుందని, ఇవి ఆంధ్రప్రదేశ్ రైతులు సాధారణంగా ఉత్పత్తి చేసే సైజులు కావున ఆ కౌంట్ వచ్చే వరకు మధ్యస్థ పట్టుబడులు చేయనవసరం లేదన్నారు. భారతీయ రొయ్యలపై అమెరికా విధించే సుమారు 20 శాతం టారిఫ్ ఇతర పోటీ దేశాలపై ఉన్న టారిఫ్‌లతో సమానంగా ఉండటం వల్ల అంతర్జాతీయ సముద్ర ఆహార ఎగుమతి మార్కెట్‌లో భారతదేశ పోటీ సామర్థ్యం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

**షిప్పింగ్ కంటైనర్ల కొరతపై ప్రచారం అసత్యం** : ప్రస్తుతం షిప్పింగ్ కంటైనర్ల కొరత ఉందని ప్రచారం జరుగుతున్న వార్తలు అసత్యమని మంత్రి స్పష్టం చేశారు. కంటైనర్ల కొరత కారణంగా ఎగుమతులు ప్రభావితం అవుతున్న పరిస్థితి ప్రస్తుతం లేదని, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కంటైనర్లు ఇప్పటి వరకు వెనక్కిరాలేదని తెలిపారు. ఎగుమతుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు, రైతులకు సమయానుకూల సూచనలు అందించేందుకు ప్రతి నెల చివరి వారంలోఘ్రాణాణూ డైరెక్టర్లు, అక్వాకల్చర్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతదేశం , యూరోపియన్ యూనియన్ మధ్య కొనసాగుతున్న ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చర్చలు పూర్తైతే భారత సముద్ర ఆహార ఎగుమతులకు మరింత మార్కెట్ అవకాశాలు లభించి భవిష్యత్తులో ఎగుమతులు పెరగడానికి దోహదపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు** : ఆక్వా రైతులు భయంతో లేదా ముందస్తు హార్వెస్టింగ్ చేయనవసరం లేదని, ఇలా చేయడం వల్ల మార్కెట్‌లో ఒకేసారి అధిక సరఫరా ఏర్పడి రొయ్యల ధరలు పడిపోవడం, రైతులకు ఆర్థిక నష్టం కలగడం జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఎగుమతిదారులు మరియు మత్స్యశాఖ అధికారుల సలహాలతో తమ ప్రణాళిక ప్రకారం కల్చర్ సైకిల్ పూర్తయ్యాక మాత్రమే సరైన సమయంలో హార్వెస్టింగ్ చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖ అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ యూనిట్లు , ఇతర సంబంధిత భాగస్వాములతో సమన్వయం చేస్తూ రాష్ట్రం నుండి సముద్ర ఆహార ఎగుమతులు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని రొయ్యల రైతులు నిరాధారమైన వార్తలు , వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా, శాస్త్రీయ విధానంలో అక్వాకల్చర్ కార్యకలాపాలను కొనసాగించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

## ఏపీ వారసత్వ సంపదకు డిజిటల్ సొబగులు

(మొదటి పేజీ తరువాయి)

ఆశయాలకు అనుగుణంగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ముంబయి పర్యటనలో ఉన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రెండో రోజు బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో'ఏరోస్ ఇన్నోవేషన్' ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందంతో ఫలప్రదమైన సమావేశాన్ని నిర్వహించారు.

**ప్రపంచ స్థాయి కల్చరల్ ఏఐ ఎకోసిస్టమ్** : భారతీయ సంస్కృతి, పురాణాలు, భాషలు, కథా సంప్రదాయాలను లోతుగా అర్థం చేసుకునేలా రూపొందించిన ఏరోస్ ఇన్నోవేషన్ యొక్క 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచంలోనే మొదటి 'కల్చరల్ ఏఐ' పర్యాటక వ్యవస్థను అభివృద్ధి చేసే అంశంపై మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ అత్యాధునిక సాంకేతికత ద్వారా మన రాష్ట్ర సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**అద్భుతమైన డిజిటల్ పర్యాటక అనుభూతులు** : ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని పురాతన దేవాలయాలు, చారిత్రక వారసత్వ కట్టడాలు, గొప్ప సాంస్కృతిక గాథల చుట్టూ పర్యాటకులకు అద్భుతమైన 'ఇమ్మర్సివ్ డిజిటల్ జర్నీ' అనుభూతులను అందించడమే ఈ చొరవ ప్రధాన ఉద్దేశ్యం. పర్యాటకులు కేవలం సందర్శించడమే కాకుండా మన చరిత్రను డిజిటల్ మాధ్యమంలో అనుభూతి చెందేలా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది," అని పేర్కొన్నారు.

**యువతకు ఉపాధి - 'క్రియేటర్ ఎకానమీ'కి ఊతం** : ఈ భాగస్వామ్యం కేవలం పర్యాటకానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని యువ కళాకారులు, కథకులు, డిజైనర్లు, సినీ నిర్మాతలు, డిజిటల్ క్రియేటర్లకు అంతర్జాతీయ వేదికను కల్పిస్తుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. తద్వారా అభివృద్ధి చెందుతున్న 'క్రియేటర్ ఎకానమీ' (సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ), విస్తృతమైన 'ఆరెంజ్ ఎకానమీ'లో ఆంధ్రప్రదేశ్ యువత కీలక పాత్ర పోషించి ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

**గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్..ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ వారసత్వం** : సాంకేతికత, సంస్కృతి, పర్యాటక రంగాలను అనుసంధానం చేస్తూ కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టించే దిశగా ఏరోస్ ఇన్నోవేషన్ మరియు ఏపీ పర్యాటక శాఖ కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఇమ్మర్సివ్ హెరిటేజ్ టూరిజంలో ప్రపంచ అగ్రగామిగా నిలబెడతామని, సృజనాత్మక వ్యవస్థాపకతకు కొత్త మార్గాలను ఈ ప్రాజెక్ట్ సుగమం చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏరోస్ యూనివర్స్, ఏరోస్ నౌ సీఈఓ విక్రమ్ తన్నా, ఏరోస్ ఇన్నోవేషన్ గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పియూష్ భాటియా, ఏరోస్ వెల్నెస్ ఆర్ అండ్ డి సీఈఓ డాక్టర్ శిల్పా దేశాయ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున ఏపీ టూరిజం అథారిటీ డిప్యూటీ సీఈఓ ఎ. శ్రీనివాస్, ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సత్యప్రభ, మార్కెటింగ్ మేనేజర్ రఫీక్, సీనియర్ కన్సల్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మీరు అంత ఘనులా జగన్‌రెడ్డీ?




- అయితే...ప్రజలు మీకు రెండు పంగనామాలే ఎందుకు పెట్టారు?
- ప్రజాహితం కోరేవారు అయితే శాసన సభకు ఎందుకు రావడంలేదు?
- పలు సంక్షేమ పథకాల కింద మీరు ఎగ్గొట్టిన చెల్లింపుల సంగతేంటి?
- ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించేంత సీను లేదని తెలుసుకోండి
- ప్రజారోగ్య రంగాన్ని మీరు చెరబట్టింది వాస్తవం కాదా?
- ఎన్టీఆర్ వైద్య సేవకు, మందుల కొనుగోలుకు, పలు నిర్మాణ కార్యాక్రమాలకు బకాయిలు ఎందుకు పెట్టారు?
- పలు అంశాలపై జగన్‌రెడ్డిని నిలదీసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : తన హయంలో ఆర్థిక నిర్వహణ ఎంతో భేష్‌గా ఉందని, సంక్షేమ పథకాల అమలు సూపర్‌గా జరిగిందని స్వీయ డబ్బా కొట్టుకోవడానికి గురువారం నాడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నాన్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన పత్రికా సమావేశంలో జగన్ రెడ్డి ప్రస్తావించిన పలు అంశాలు, చేసిన వ్యాఖ్యలపై ఆయనను మంత్రి నిలదీశారు. సుదీర్ఘ అనుభవం, సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల పట్ల సమ దృష్టి, యువత భవిత పట్ల దార్శనికతతో వ్యవహరించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించేంత సీను జగన్ రెడ్డికి లేదని మంత్రి ఎద్దేవా చేశారు.

**కేవలం 11సీట్ల మాటేమిటి?** : తన పాలనలో ఆర్థిక నిర్వహణ అద్భుతంగా జరిగిందని, చెప్పిన మేరకు సంక్షేమ పథకాల్ని అమలు చేశామని చెప్పుకోచూసిన మాజీ సిఎంకు 2024 ఎన్నికల్లో శాసన సభలో 11 సీట్లతో కేవలం రెండు పంగ నామాలు మాత్రమే ఎందుకు పెట్టారో తెలుసుకుని మరో పత్రికా సమావేశంలో జగన్‌రెడ్డి వివరించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారంనాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిజంగా అంత సమర్థమైన పాలన అందించి ఉంటే ప్రజలు ఎందుకు తిరస్కరించారో ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోవాలని... అలా చేస్తే తాను అంత ఘనుడ్ని కాను అన్న వాస్తవం జగన్ రెడ్డికి తెలుస్తుందని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురవడంతో మాజీ ముఖ్యమంత్రి మైండ్ బ్లాంక్ అయ్యిందని దరిమిలా ఊహా లోకంలో ఉంటూ అవాకులు చవాకులతో జగన్‌రెడ్డి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన ఐదేళ్ల విధ్వంసాన్ని ప్రజలు అనుభవ పూర్వకంగా గుర్తించడంతో జగన్‌రెడ్డికి కొన్ని దశాబ్దాలపాటు రాజకీయ మనుగడ లేదని... ఈ విషయాన్ని తెలుసుకున్న ఆయన దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు.

**అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు జగన్‌రెడ్డీ?** : గురువారం నాడు జరిగిన సుదీర్ఘ పత్రికా సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి పలు సార్లు ఇటీవల ముగిసిన శాసన సభ సమావేశాలు 16 రోజుల పాటు జరిగాయని, ఏ ఒక్క ప్రజా సమస్యపైనా కూటమి ప్రభుత్వం సమాధానం ఇవ్వలేదంటూ వాపోయిన జగన్‌రెడ్డి మొదటి రోజున కేవలం 11 నిమిషాలు పాటే సభకు హాజరై మిగతా రోజులన్నీ సమావేశాలకు ఎందుకు దూరంగా ఉన్నారో జవాబు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తన దుష్ట పాలనలో పోలీసుల చేత ఎముకలు విరిగేలా కొట్టించిన రఘురామకృష్ణంరాజును సభా నిర్వహణ సమయంలో ' అధ్యక్షా ' అని సంబోధించాల్సి వస్తుందని సభకు రావడంలేదని... ఇది సబబా అని మంత్రి నిలదీశారు.

కూటమి ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, మహిళలపై దాడులు, ఎన్నికైన ప్రజాప్రతినిధుల కోసం నిర్వహించిన ఆటవిడుపు మొదలైన అంశాలను పత్రికా సమావేశంలో ప్రస్తావించిన జగన్‌రెడ్డి ఆ విషయాలను శాసన సభలో ఎందుకు లేవనెత్తలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు సరైన వేదిక శాసన సభా లేక తాడేపల్లి ప్యాలస్సా జగన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. నియమాల మేరకు వీలుకాకున్నా ప్రతిపక్ష నాయకుని హోదా ఇవ్వకపోవడం వల్లే శాసన సభకు దూరంగా ఉంటున్నానంటూ జగన్‌రెడ్డి ఆత్మవంచనకు పాల్పడుతూ ప్రజల వివేకాన్ని కూడా అవమానిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ దుయ్యబట్టారు. ఈ వైఖరి వచ్చే ఎన్నికల దాకా కొనసాగుతుందా లేదా జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.

**జగన్ ఆర్థిక ఉగ్రవాదానికి రాష్ట్రం బలి** : అంకెల గారడీతో తన ఆర్థిక నిర్వహణను గొప్పగా చూపే ప్రయత్నం చేసిన మాజీ ముఖ్యమంత్రి ఆర్థిక ఉగ్రవాదానికి రాష్ట్రం బలైన సంగతి యావన్మందికి తెలిసిన సత్యమని, జగన్ అండ్ కో కమీషన్ల అరాచకత్వానికి పలు పరిశ్రమలు ,పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచి పారిపోవడంతో రాష్ట్ర ఆదాయం జగన్ హయాంలో తగ్గుముఖం పట్టి కొనసాగిందని దాని పరిణామాలను కూటమి ప్రభుత్వం భరిస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. అంకెలను తనకనుకూలంగా చెప్పుకోచూసిన జగన్‌రెడ్డి తాను చేసిన భారీ అప్పుల్లో ఏమేరకు అభివృద్ధి పనులకు వినియోగించారో చెప్పే ప్రయత్నం మాత్రం చెయ్యలేదని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పుల్లో అధిక శాతం అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తున్నట్లు ఆర్థిక విశ్లేషకులు కూడా గమనించారని మంత్రి తెలిపారు.

**ప్రజారోగ్య రంగాన్ని చెరబట్టిన జగన్‌రెడ్డి** : పత్రికా సమావేశంలో కూటమి ప్రభుత్వ ప్రజారోగ్య నిర్వహణపై జగన్‌రెడ్డి చేసిన ఆరోపణలను మంత్రి సత్యకుమార్ యాదవ్ తిప్పికొట్టారు. ప్రజల ఆరోగ్యం పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే పేదలకు మేలు చేసే డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద సేవలందించిన నెట్వర్క్ ఆసుపత్రులకు రూ. 2,400 కోట్లు, మందుల సరఫరాదారులకు మరో రూ. 600 కోట్లు, వివిధ నిర్మాణ పనుల చెల్లింపులకు సంబంధించి మరో రూ. 1,000 కోట్లు జగన్ రెడ్డి బకాయిలు పెట్టడం వాస్తవమని మంత్రి తెలిపారు. జీరో వేకెన్సీ కింద ప్రభుత్వాసుపత్రుల్లో ఖాళీలు లేకుండా భర్తీ చేశామని తరచుగా జగన్‌రెడ్డి అసత్యాలు పలుకుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చేనాటికి దాదాపు 14,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిలో 4,000 వైద్యుల పోస్టులు కూడా ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ స్థాయిలో ఖాళీల అవాంఛనీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే దాదాపు 8,669 ఖాళీలను భర్తీ చేసిందని ఆయన అన్నారు. మరో 863 వైద్యుల నియామక ప్రక్రియ సాగుతోందని మంత్రి తెలిపారు. వీటితో పాటు 4,900 మందికి పదోన్నతులు కల్పించి వివిధ స్థాయిల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజారోగ్య వ్యవస్థ కుంటుపడిందని మొసలి కన్నీరు కారుస్తున్న జగన్‌రెడ్డి తన హయాంలో పూర్తి భిన్నంగా వ్యవహరించి ప్రజారోగ్య రంగానికి తూట్లు పొడిచారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు.

## మృతి చెందిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పెన్షనులే తొలగించాం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం మృతి చెందిన,శాశ్వతంగా వలసవెళ్లిన పెన్షన్లు మాత్రమే రద్దయ్యాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఖండించారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఆరు నెలలకు సిక్స్ స్టెప్ వ్యాలీడేషన్ పేరుతో 5 ఏళ్లలో ఏకంగా 11 లక్షలకు పైగా పెన్షన్లు రద్దు చేసి పేదల పొట్టగొట్టారని కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు.గత ఐదేళ్ల పాలన కాలంలో ఇష్టం వచ్చినట్టు పెన్షన్లు తొలగించారని, ఈ ప్రభుత్వం 20 నెలల పాలనలో అన్యాయంగా ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని, పేదలకు అన్యాయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతి నుంచి, ప్రతీ నెలా స్పౌస్ పెన్షన్ కోటాలో వితంతువులకు పెన్షన్ మంజూరు చేస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

నెల నెలా స్పౌస్ పెన్షన్ లను మంజూరు చేస్తుంటే, ఏ ఒక్క పెన్షన్ మంజూరు చేయలేదని ఒక మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. వారి సొంత టీవీ ఛానెల్స్ లో, పెయిడ్ మీడియాలో 6 లక్షల పెన్షన్ లు తొలగించారు, ఇంకో 7 లక్షల 46 వేల పెన్షన్ లు తొలగిస్తారు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని కొండపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంూాజు చీశ 31 శీట 2021 ప్రకారం బెవరేజెస్ కార్పొరేషన్ నిధుల ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు చట్టం చేశారని, గత ప్రభుత్వం 2021-24 మధ్య కాలంలో బేవరేజెస్ కార్పొరేషన్ నుండి ?18,472.59 కోట్లు ఖర్చు చేసిందని తెలిపిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రూ. 11 వేల 140.46 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని శ్రీనివాస్ పేర్కొన్నారు.



## తుంబకుప్పం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని సందర్శించిన టీడీపీ మండల అధ్యక్షుడు ధరణి ప్రసాద్

**బంగారుపాళ్యం, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్.పి. ధరణి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రభుత్వ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవల గురించి ప్రజలు, రైతులను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలతో కార్యాలయానికి వచ్చే రైతులు, మహిళలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కోక ప్రకాష్ నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, జిల్లా పార్టీ కార్యదర్శి రవి, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ హరిప్రసాద్, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు గిరిబాబు, రాధాకృష్ణ నాయుడు, సూరి నాయుడు, దొరబాబు, జిల్లా ప్రసాద్, రాజమాణిక్యం, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

### ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా నిర్వహించే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ అధికారు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 1,93,050 పశువులకు టీకాలు వేయాలనే లక్ష్యంతో 34 బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఒక్కో బృందంలో ఒక పశువైద్యుడు, ఒక పారా వెటర్నరీ సిబ్బంది, ఒక పశుసంవర్ధక సహాయకుడు ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్న విషయాన్ని వివరించాలని.. వ్యాధి లక్షణాలు, వ్యాధి వల్ల కలిగే నష్టాలు, వ్యాధి నిరోధక టీకాల వల్ల కలిగే లాభాలను వివరించాలని సూచించారు. నాలుగు నెలల వయసు దాటిన ప్రతి ఆవు లేదా గేదె జాతి పశువులకు తప్పనిసరిగా టీకా వేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గన్నవరం నారాయణ పాఠశాల నందు సైబర్ భద్రతపై అవగాహన సదస్సు




**గన్నవరం, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, నేటి డిజిటల్ యుగములో విద్యార్థులు ఇంటర్నెట్ సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణ పాఠశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన సదస్సులో నిపుణులు పిలుపునిచ్చారు. పాఠశాల యజమాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు శ్రీధర్ గన్నవరం ఎస్ఐ ప్రశాంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివం -ాలు మరియు ఫోటోలు పంచుకోకూడదని విద్యార్థులకు తెలియజేశారు. బ్యాంకిం గ్ వివరాలు మరియు పాస్వర్డ్ ఎవరికీ తెలియజేయకూడదని, బలమైన పాస్వర్డ్ ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఆన్లైన్లో ఎవరైనా వేధింపులకు గురి చేస్తే భయపడకుండా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నంబర్ కి ఫిర్యాదు చేయమన్నారు. ఆన్లైన్ గేమ్స్ ఆడే సమయంలో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. సాంకేతికతను అంది పుచ్చుకో వడం ఎంత అవసరమో దానివల్ల కలిగే ప్రమాదాల పట్ల అవగా హన కలిగి ఉండ టం అంతకంటే ముఖ్యం అని సబ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ , ప్రశాంతి తెలియజేశారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ భాషా, ఏ.జీ. ఎం సత్తిరెడ్డి , అకాడమిక్ డీన్ నవీన, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు , ఘట్టాలు అంశంపై గెస్ట్ లెక్చర్



**మైలవరం, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం " ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు , ఘట్టాలు 1937 –56 " అనే అంశం పైన అతిథి ఉపన్యాసము ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి ప్రారంభించగా, చరిత్ర విభాగం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు జి. సుజాత మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులోని సంఘటనలను ముఖ్యంగా 1937 శ్రీ బాగ్ ఒప్పందం , అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగాన్ని కొనియాడారు. నాటి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు , చరిత్ర అధ్యాపకులు డి. శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీనివాసరావు జోలికి వస్తే ఊరుకునేది లేదు

- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ



**విజయవాడ, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తన అనుచరులతో ఎమ్మెల్యే పై అనుచిత ప్రవర్తన సరిగా లేదని ఎంపీ తన ప్రవర్తన మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం ఉన్న గ్రామంలో మీడియా సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా రిజర్వ్డ్ స్థానం అయినా తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొడుకుపూడి శ్రీనివాసరావు పట్ల ఎంపీ పేరు సరిగా లేదని ఎమ్మెల్యే దళితుడని ఎంపీ అలా ప్రవర్తించడం మానుకోవాలని ఎమ్మెల్యే కి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకోవాలని చూస్తే కేశినేని శివనాథుని ఎమ్మార్పీఎస్ చూస్తూ ఊరుకోదని ఎంపీ ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నూకపోగు ఏసు మాదిగ గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి మంద వేణు మాదిగ విజయవాడ రూరల్ మండలం పూర్తిగడ్డ దేవదాసు మాదిగ మండల నాయకుడు కోంద్రు మోహన్ దాస్ మాదిగ నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రత్తిపాటి ఎమ్మెల్యే శ్రీనివాసరావు జోలికి వస్తే ఊరుకునేది లేదు ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర రావు మాదిగ తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తన అనుచరులతో ఎమ్మెల్యే పై అనుచిత ప్రవర్తన సరిగా లేదని ఎంపీ తన ప్రవర్తన మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం ఉన్న గ్రామంలో మీడి యా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లా డుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా రిజర్వ్డ్ స్థానం అయినా తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొడుకుపూడి శ్రీనివాసరావు పట్ల ఎంపీ పేరు సరిగా లేదని ఎమ్మెల్యే దళితుడని ఎంపీ అలా ప్రవర్తించడం మానుకోవాలని ఎమ్మెల్యే కి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకోవాలని చూస్తే కేశినేని శివనాథుని ఎమ్మార్పీఎస్ చూస్తూ ఊరుకోదని ఎంపీ ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నూకపోగు ఏసు మాదిగ గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి మంద వేణు మాదిగ విజయవాడ రూరల్ మండలం పూర్తిగడ్డ దేవదాసు మాదిగ మండల నాయకుడు కోంద్రు మోహన్ దాస్ మాదిగ నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రత్తిపాటి బుచ్చయ్య, మాదిగ ప్రభాకర్, మాదిగ నల్లమోతు, కిషోర్ మాదిగ మొదలగువారు పాల్గొన్నారు. బుచ్చయ్య మాదిగ ప్రభాకర్ మాదిగ నల్లమోతు కిషోర్ మాదిగ మొదలగువారు పాల్గొన్నారు ఎమ్మెల్యే శ్రీనివాసరావు జోలికి వస్తే ఊరుకునేది లేదు. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర రావు మాదిగ తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తన అనుచరులతో దాడి చేయించడం సరికాదని ఎంపీ తన ప్రవర్తన మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వ రరావు మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో మీడియా సమావే శం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ యవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవ ర్గాలు ఉండగా రిజర్వ్డ్ స్థానం అయినా తిరువూరు నియోజ కవర్గం ఎమ్మెల్యే కొడుకుపూడి శ్రీనివాసరావు దళితుడ ని ఎంపీ తను ఇష్టానుసారంగాప్రవర్తించడం, మానుకో వాలని ఎమ్మెల్యే కి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకోవాలని చూస్తే కేశినేని శివనాథుని ఎమ్మార్పీఎస్ చూస్తూ ఊరుకోదని ఎంపీ ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నూకపోగు ఏసు మాదిగ గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి మంద వేణు మాది గ విజయవాడ రూరల్ మండలం పూర్తిగడ్డ దేవదాసు, మాదిగ మండల నాయకుడు కోంద్రు మో హన్ దాస్, మాదిగ నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షు లు ప్రత్తిపాటి బుచ్చయ్య, మాదిగ ప్రభాకర్, మాదిగ నల్లమోతు కిషోర్, మాదిగ మొదలగువారు పాల్గొన్నారు.

### రాజా పబ్లిక్ స్కూల్ మహిళా జూనియర్ కళాశాల

# నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గోకవరం, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**



తూర్పుగోదావరి జిల్లాలోని మండల కేంద్రం గోకవరంలోని రాజా పబ్లిక్ స్కూల్ యాజమాన్యం త్వరలో ప్రారంభించబోయే మహిళా జూనియర్ కళాశాల నూతన భవనాన్ని మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. అనంతరం రాజా పబ్లిక్ స్కూల్ 46వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.కేవలం రెండు గదులతో ప్రారంభమైన స్కూలులో నేడు 1500 మంది విద్యార్థులు చదుకుంటున్నారంటే చైర్మన్ సూర్యప్రకాశరావు కార్యదక్షతే కారణమని, గ్రామీణ ప్రాంతంలో లాభనష్టాలు లేని విధానంలో సామాన్యకుటుంబాల వారికి అందుబాటులో తక్కువ ఫీజులతో విద్యాసంస్థను క్రమశిక్షణతో నడపటం చైర్మన్ సూర్యప్రకాశరావుకే సాధ్యమైందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.కేవలం 11మంది విద్యార్థులతో 1980లో ప్రారంభించిన రాజా పబ్లిక్ 46వ వార్షికోత్సవం జరుపుకోవడం వెనుక గ్రామంలోని పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని,విద్యార్థుల క్రమశిక్షణ, అభివృద్ధే లక్ష్యంగా విద్యాసంస్థను నడుపుచున్నామని ,విద్యాస ంస్థలో 60 మంది టీచర్లు,20మంది డ్రైవర్లు,ఇతర సిబ్బందితో సుమారు 100 మందికి ఉపాధి కల్పిస్తున్నామని చైర్మన్ సూర్యప్రకాశరావు తెలిపారు.గత మూడేళ్ళుగా పదవతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించింది రాజా పబ్లిక్ స్కూల్ విద్యార్థులేనని ఆయన చెప్పారు.త్వరలో ప్రారంభించబో యే మహిళా జూనియర్ కళాశాలను ఇదే క్రమశిక్షణతో నడిపి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని చైర్మన్ సూర్యప్ర కాశరావు తెలిపారు.ఈ కార్యక్రమాలలో జగ్గంపేట ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్,మాజీ జెడ్పీటీసీ పాలూరి బోసుబాబు,మంగరాతి రాము,దాసరి తమ్మన్న దొర,వరసాల ప్రసాద్, సర్పంచ్ కొమరం శ్రావణి, మండిగ గంగాధర్, రాజా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ రమానాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ



**గన్నవరం, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

జాతిపిత మహాత్మా గాంధీ నివసించిన సబర్మతి ఆశ్రమాన్ని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సందర్శించారు. గుజరాత్లోని అహ్మదాబాద్ పట్టణానికి సమీపంలో సబర్మతి నది ఒడ్డున 1917 వ సంవత్సరం మహాత్మా గాంధీ ఈ ఆశ్రమాన్ని నిర్మించారు. అప్పటినుంచి 1930 సంవ త్సరం వరకు గాంధీజీ ఇదే ఆశ్రమంలో నివసించారు. భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన దండయాత్ర ను 1930 మార్చ్ 12 వ తేదీ ఇక్కడి నుంచే గాంధీజీ ప్రారంభించారు. సోమవారం ఆశ్రమా న్ని సందర్శించిన యార్లగడ్డ ఆశ్రమం మొత్తం కలియ తిరిగి ఆశ్రమ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని నేలకు నమస్కరించి గాంధీజీ వినియోగించిన వస్తువులను చూస్తూ ఆయన స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రాత్మక పవిత్ర స్థలాన్ని సందర్శించడం గొప్ప అనుభూతినిచ్చిందని ఈ సందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. ఆ మహనీయుడు నడయాడిన పవిత్ర భూమిలో కొద్ది సమయం గడపటం ఉత్సాహా న్నిచ్చింద న్నారు. జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత అంకితభావంతో పని చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన టి20 ప్రపంచ కప్ ఫైనల్ పోటీని స్టేడియంలో ఉండి ప్రత్యక్షంగా తిలకించిన ఆయన భారత జట్టు తిరుగులేని ఆదిపత్యా న్ని ప్రదర్శించి ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్టేడియ ంలోని దాదాపు 1.32 లక్షల మంది క్రికెట్ అభిమా నుల కేరింతల మధ్య ఉండి మ్యాచ్ తిలకించడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనగా పేర్కొన్నారు. ఇంతటి భారీ జనసమూహం మధ్య తాను ఎప్పుడు క్రికెట్ మ్యాచ్ చూడలేదని, ఇంత జన సమూహం ఉన్న బహిరంగ సభలలోనూ తాను ఇప్పటి వరకు పాల్గొన లేదని తెలిపారు. భారత జట్టు విజయాన్ని దగ్గరుండి చూడటం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింద న్నారు. స్టేడియంలో ఉన్న జన సమూహం కన్నా ఎక్కువమంది (1.35లక్షలు ) గన్నవరం నియోజ కవర్గం లో తనకు ఓట్లు వేసి శాసనసభకు పంపిం చారని వారందరి సమస్యలు తీర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందంజలో నిలపాలన్న ఆకాంక్ష కలిగిందన్నారు.



- సబ్ కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి

# ఆగిరిపల్లి రిజర్వాయర్ శుభ్రపరచాలి

**ఆగిరిపల్లి, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆగిరిపల్లి మండలంలోని గ్రామాలకు సురక్షితమైన మంచినీరు అందించే ఆగిరిపల్లి రిజర్వాయర్‌ను వెంటనే శుభ్రపరచాలని గ్రామస్తులు నూజివీడు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, ఆగిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దేవుని చెరువు వద్ద సుమారు 30 సంవత్సరాల క్రితం 27 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయర్ నిర్మించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలాలను నిల్వ చేసి శుద్ధి చేసి ఆగిరిపల్లి మండలంలోని 14 అవాస ప్రాంతాలకు, అలాగే నూజివీడు మండలం రావిచెర్ల గ్రామానికి సురక్షితమైన తాగునీటిని ఈ రిజర్వాయర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. అయితే ప్రస్తుతం రిజర్వాయర్ పరిధిలో తుమ్మ చెట్లు విపరీతంగా పెరగడంతో నీరు కలుషితమవుతున్న పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు తెలిపారు. ఈ నీటినే గ్రామ ప్రజలు వినియో గిస్తున్నందున వెంటనే రిజర్వాయర్‌ను శుభ్రపరచి ప్రజల కు పరిశుభ్రమైన మంచి నీరు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థుడు గంప వెంకటేశ్వ రరావు నూజివీడు ఉప కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రిజర్వాయర్‌లో పెరిగిన తుమ్మ చెట్లను తొలగించి నీటిని శుద్ధి చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా రిజర్వాయర్ చుట్టూ ఉన్న కరకట్టను శుభ్రపరిచి అభివృద్ధి చేసి ఉద్యానవనంగా మార్చాలని గ్రామస్తులు సూచించారు. అలా చేస్తే గ్రామ ప్రజలకు విశ్రాంతి స్థలంగా మారడంతో పాటు పర్యాటక ప్రదేశంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

### నూనె గింజల సాగు, కిచెన్ గార్డెన్ పై అవగాహన సదస్సు
### మండల వ్యవసాయ అధికారిని డాక్టర్ నవ్య



మంథని, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకమని మంథని మండల వ్యవసాయ అధికారిని డాక్టర్ నవ్య అన్నారు. మంగళవారం మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఏటీఎంఏ వరిలో మేలైన రకల సాగు, నానో ఫర్టిలైజర్స్ వల్ల లాభాలు, నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్ మీద అవగాహనపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యానవన వైస్ ప్రిన్సిపల్, సర్పంచ్, ఉప సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ నూనె గింజల సాగు, కిచెన్ గార్డెన్ మీద రైతులకి అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్

### శంషాబాద్ వద్ద మెట్రోతో అనుసంధానం
### హైదరాబాద్ కేంద్రంగా మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్ల ప్రతిపాదన



హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) : శంషాబాద్ వద్ద హైస్పీడ్ రైల్ టెర్మినల్‌కు మెట్రో రైలు అనుసంధానం విమానాశ్రయం, ఓఆర్ఆర్, మెట్రో, బుల్లెట్ రైలు ఒకేచోట కలిసేలా మెగా జంక్షన్ ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి అధ్యయనానికి అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు రాజధాని నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు రంగం సిద్ధమవుతోంది. నగర శివారులోని శంషాబాద్ కేంద్రంగా ఏర్పాటు కానున్న హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) నెట్‌వర్క్‌ను మెట్రో రైలుతో అనుసంధానించే బృహత్ ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మెగా ప్రాజెక్టుపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్ర ప్రభుత్వం 2026–27 బడ్జెట్‌లో హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. గంటకు 300 నుంచి 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైళ్ల కోసం శంషాబాద్ విమానాశ్రయానికి దగ్గరలో ఉన్న బహదూర్‌గూడ, రషీద్‌గూడ ప్రాంతాల్లో భారీ టెర్మినల్ నిర్మించనున్నారు. ఇందుకోసం అవసరమైన సుమారు 500 ఎకరాల భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సుముఖత చూపింది. మరోవైపు, మెట్రో రెండో దశలో భాగంగా నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి, అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కొత్త లైన్లు నిర్మిస్తున్నారు. ఈ మెట్రో మార్గాలను నేరుగా ప్రతిపాదిత హైస్పీడ్ రైల్ టెర్మినల్‌తో కలపాలని ప్రభుత్వం యోచిస్తోంది. తద్వారా శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు, మెట్రో రైలు, బుల్లెట్ ట్రైన్ అనే నాలుగు ప్రధాన రవాణా వ్యవస్థలు ఒకేచోట కలిసేలా ఒక మెగా జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## అమీర్ పేట్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా. వెంకటేష్ గౌడ్

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా వెంకటేష్ గౌడ్





(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 11 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా అమీర్పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మన్సన్ పల్లి వెంకటేష్ గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అమీర్పేట పద్మావతి ఫంక్షన్ హాల్లో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండమోని అంజయ్య ముదిరాజ్, వర్కల యాదగిరి గౌడ్, ఆవుల యాదయ్య, కేజే ప్రసాద్, తొంట ఈశ్వరయ్య, గళ్ళ యాదయ్య , ఆవుల రఘుపతి, తాళ్ల రమేష్ గౌడ్, సాంబ మల్లేష్, కడల భాస్కర్, వర్కల రమేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర చంద్రమోహన్, హైతబాద్ రాజేందర్, గళ్ళ అనిల్, వంశీ గౌడ్, నీరటి మల్లేష్, బస్వా యాదయ్య, తాళ్ల అంజయ్య, వర్కల సత్తయ్య, లింగాల బాలరాజు, బొమ్మ శ్రీనివాస్ గౌడ్ , బీర్ల ప్రశాంత్, సిహెచ్ అనిల్, కార్తీక్ గౌడ్, భరత్, తొంట సంతోష్, కంది వినయ్, వార్డ్ మెంబర్లు దప్పు జనార్దన్, మహమ్మద్ షఫీ, మంచినీళ్ల శ్రీనివాస్ తదితరుల నాయకులతో కలిసి వెంకటేష్ గౌడ్ ను అమీర్పేట గ్రామ అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల విద్యుత్, 500 కే ఉచితంగా గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు , ఇలాంటి పథకాలు మరెన్నో అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి, గౌరవప్రదమైన జీవన ప్రమాణాలను కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. కేఎల్ఆర్ సహకారంతో అమీర్పేట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ సీనియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు

## ఉప్పుగడ్డ తండాలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో పారిశుధ్య కార్యక్రమం-సర్పంచ్ నేనావత్ రాజు నాయక్



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 11 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని ఉప్పుగడ్డ తండా గ్రామ పంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కాలనీలో శుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ, గ్రామ సెక్రటరీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మోహన్, వార్డు సభ్యులు శ్రీను, రవీందర్, పరమేష్, శివ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు మరియు కాలనీ వాసులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అంగోజు భాస్కర్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### -ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెంజర్ల యాదయ్య



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 11 : అంగోజు భాస్కర్ నాయక్‌కు పుట్టినరోజు సందర్భంగా రామచంద్రగూడ గ్రామ ఉప సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెంజర్ల యాదయ్య, డబుల్ కూడా గ్రామ శాఖ అధ్యక్షులు గోరా దయాకర్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. అంగోజు భాస్కర్ నాయక్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు ఆరోగ్యంగా, ఆనందంగా జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు
- 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలు
- తెలంగాణ 'బ్రాండ్' ప్రతిబింబించేలా ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు
- సమన్వయలోపం తలెత్తకుండా స్పెషల్ ఆఫీసర్, శాఖలవారీగా నోడల్ అధికారులు
- ఈ నెలఖారుకు డీపీఆర్ పూర్తి... తొలి దశలో 'టైర్ – 1' ప్రాంతాల్లో పనులు
- కేబినేట్ సబ్ కమిటీ తొలి సమావేశంలో మంత్రులు



మంథని/పెద్దపల్లి, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : కుంభమేళా తరహాలోనే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు 2027' క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ తొలి సమావేశంలోలి... సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కర నిర్వహణ తేదీలు, సంబంధిత శాఖల సన్నద్ధత, భవిష్యత్తు కార్యాచరణను సమీక్షించి... అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందన్నారు. అదే స్ఫూర్తితో... మరింత రెట్టించిన ఉత్సాహంతో రాబోయే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు, 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలను నిర్వహించాలని వేద పండితులు నిర్ణయించారన్నారు. సుమారు 8 కోట్ల మంది భక్తులు ఈ పుష్కరాలకు తరలి వచ్చే అవకాశముందని, అందుకు అనుగుణంగానే గోదావరి ప్రవహించే జిల్లాల్లో... ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ... 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేశామన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా చోట్ల క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఘాట్లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా ప్రణాళికలను ప్రత్యేకంగా రూపొందిస్తున్నామన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వేగంగా పనుల్ని ప్రారంభించేలా ముమ్మర కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ నెల చివరి నాటికి డీపీఆర్ లను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. తొలి దశలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు రద్దీ అధికంగా ఉండే తొమ్మిది ప్రాంతాలను 'టైర్ -- 1' కింద ఎంపిక చేశామన్నారు. సమన్వయలోపం తలెత్తకుండా గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్, శాఖల వారీగా నోడల్ అధికారులను నియమిస్తామన్నారు. ప్రతి ఘాట్ దగ్గర ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఎమర్జెన్సీ రూట్, అత్యాధునిక వైద్య సౌకర్యాలు, పార్కింగ్ తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. పుష్కర ఏర్పాట్లలో రాజీపడే ప్రసక్తే లేదని, పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అత్యంత పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.



# స్కూలుకు 'తాళం'.. విద్యార్థుల 'ఆక్రందన..

### విట్యాల హెచ్ఎం నిర్లక్ష్యంపై ఉగ్రరూపం దాల్చిన విద్యార్థులు..
### హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు..
### మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి..
### మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్‌ని పంపండి..




షాద్నగర్ నియోజకవర్గం మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : షాద్నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలంలోని గ్రామంలో




ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం "బడిబాట" అంటూ విద్యార్థులను బడికి రమ్మని పిలుస్తుంటే, మరోవైపు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక ప్రధానోపాధ్యాయుడు మాత్రం విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేశారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం విట్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది...

**జనవరి 26న కనిపించారు.. మళ్ళీ ఇప్పుడో..**

పాఠశాలకు హెడ్ మాస్టర్ , పైగా ఆయనే ఇంగ్లీష్ టీచర్. కానీ, ఆయన దర్శనం విద్యార్థులకు 'అమావాస్య కో పున్నానికో' అన్నట్లుగా మారింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున జెండా ఎగురవేసేందుకు వచ్చిన సార్, మళ్ళీ ఇప్పటివరకు పాఠశాల గడప తొక్కలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించే వారు లేక వారి చదువులు "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా మారాయి. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం మరో కొన్ని రోజుల్లో వార్షిక పరీక్షలు ఉన్న తరుణంలో, సిలబస్ పూర్తి చేయాల్సింది పోయి, 'ఏదో పని ఉంది' అంటూ కాలక్షేపం చేయడంపై విద్యార్థులు మండిపడుతున్నారు.ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయినా మా జీవితాలు ఆగమైపోతాయి, మా బతుకులతో ఎందుకు ఆడుకుంటున్నారు?" అంటూ పదో తరగతి విద్యార్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అరకొరగా వచ్చి వెళ్లే సార్, కనీసం పాఠాలు చెప్పే తీరిక లేనంతగా ఏ పనుల్లో నిమగ్నమయ్యారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఎంఈఓ సమాధానంపై విస్మయం.. హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు. సర్పంచ్ ఈ విషయంపై ఎంఈఓ కి ఫోన్ చేయగా,మీ ప్రిన్సిపాల్ గారికి వేరే పని ఉంది, 12వ తేదీ తర్వాత వస్తారు" అని సమాధానం ఇవ్వడం కొసమెరుపు. ప్రభుత్వ పాఠశాల అంటే విద్యార్థులకు విద్యను అందించడమా.. ? లేక అధికారుల వ్యక్తిగత పనులు చక్కబెట్టుకోవడమా? అని విద్యార్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి, మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్‌ని పంపండి. మా చదువులను ఎందుకు ఆగం చేస్తున్నారు..?

**విట్యాల పాఠశాల విద్యార్థుల ఆవేదన.**

**సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు తూట్లు!**

ఒక్క విద్యార్థి ఉన్నా సరే పాఠశాలను నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తుంటే, ఇక్కడ వందలాది మంది విద్యార్థులు ఉన్నా బోధించే టీచర్ లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యానికి అద్దం పడుతోంది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, విధులకు గైర్హాజరవుతూ, విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్న ఇలాంటి టీచర్లపై మరియు వారికి వత్తాసు పలుకుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సదరు హెచ్ఎంను సస్పెండ్ చేయాలని విట్యాల గ్రామస్థులు మరియు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు..

## పెండింగ్ ఫైళ్లను మార్చి 16లోపు పరిష్కరించాలి:కలెక్టర్

### సిరిగిరిపూర్‌లో కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ-సర్పంచ్ కృష్ణవేణి శీను





(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 11 : రంగారెడ్డి జిల్లా:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగిస్తూ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సిరిగిరిపూర్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిరిగిరిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, మహేశ్వరం ప్రధాన రహదారి వద్ద జరుగుతున్న శుభ్రత పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ కార్యకలాపాలను సమీక్షించి స్థానిక పరిపాలనను మరింత మెరుగుపరచేందుకు అధికారులతో చర్చించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని కూడా పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం ప్రధాన రహదారిపై జరుగుతున్న శుభ్రత పనుల పురోగతిని సమీక్షించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎటువంటి ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా మార్చి 16వ తేదీ లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో 99 రోజులపాటు కార్యచరణ ప్రణాళిక అమలు చేయాలని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అధికారులు తమ పరిధిలోని అంశాలను దశల వారీగా పూర్తి చేయాలని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రోడ్లపై చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సేకరించిన చెత్తను వెంటనే తరలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎం.పి.ఓ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులోని తండాలో ముమ్మర పారిశుద్ధ్య పనులు

### గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 11 : మహేశ్వరం మండలం నాగులోని తండా గ్రామంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం గ్రామ ఉపసర్పంచ్, గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని రోడ్లు, వీధులు, ప్రకృతి పల్లెవనం ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల పనితీరును మెరుగుపరచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. బడి, గుడి పరిసరాల్లో కూడా ప్రత్యేకంగా శుభ్రత పనులు నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో అన్ని వార్డుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## అంగోత్ భాస్కర్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నడికుడ శివ



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 11 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రామచంద్ర గూడ గ్రామ ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నడికుడ శివ మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు తో పాటుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాగిరెడ్డిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్తిక్, రామచంద్ర కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి కాదు... మన ప్రాణాల రక్షణ..

### ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

### – సురక్షిత ప్రయాణం చేయండి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి



సంగారెడ్డి జిల్లా మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడానికి సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు.. "ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి మాత్రమే కాదు, మన ప్రాణాల రక్షణ కోసం అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలి" అని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, బాధ్యతతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములు కావాలని కోరారు.



## మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలి

### కాల్వ శ్రీరాంపూర్ కే.జి.బి.వీ లో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : విద్యార్థినులకు మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కే.జి.బి.వీ ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేజీబీవీ లోని తరగతి గదులు, డైనింగ్ హాల్ , కిచెన్ ఏరియా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కేజీబీవీ పరిసరాలను క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం అవసరమైన మేర పోషకాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. అంతకు ముందు ఓదెల మండలం కొలనూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా అమలు చేస్తున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్ అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకరరానికి తరలిరండి

### – టిపిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్ధం అశోక్ పిలుపు



వరంగల్ ప్రతినిధి మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : టిపిసిసి రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నూతన నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 12న చలో హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ వేదికగా సత్యనారాయణ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకరణ ఉత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు, బొమ్మ మహేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని వరంగల్ బాలసముద్రంలో నేటి శుభోదయ పత్రికతో మంగళవారం టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఎస్సీ విభాగం కాంగ్రెస్ పార్టీ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయాలని అర్షం ఆశోక్ పిలుపునిచ్చారు

## జిల్లా అర్చగా సంగం ఆధ్వర్యంలో నూతన పంచాంగం ఆవిష్కరణ



సదాశివపేట మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : కొలనుభారతి పంచాంగ ఆవిష్కరణ సంగారెడ్డి జిల్లా జంగమ అర్చక పురోహితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సదశివపేటలోని స్థానిక పెద్ద మఠం నందు అర్చకుల సమక్షంలో నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జంగమ పురోహిత అర్చక సంఘం అధ్యక్షులు మదుపతి సంతోష్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించరూ. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బసవలింగస్వామి, కోశాధికారి శివప్రసాద్ స్వామి, కార్యచరణ అధ్యక్షులు అయ్యప్ప స్వామి,సలహాదారు నాగస్వామి అలాగే ప్రవీణ్ స్వామి వీరస్వామి నరేష్ స్వామి పెద్దమఠం లింగానంద స్వామి శివకోటి స్వామి ప్రతి సంవత్సరం కూడా వీటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జంగం అప్పుడు ఇతర సంక్షేమ సంఘాన్ని అభివృద్ధి పరిచయంలో సంగారెడ్డి జిల్లా అర్చకులు ముందుండి పాల్గొనడం జరుగుతుంది

## సదాశివపేట నుండి కొండగట్టుకు పాదయాత్ర



**సదాశివపేట మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) :** పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో నెలకొన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు మంగళవారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భక్తులతో కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని అన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో మంబిగారి ఆంజనేయులు, దూరజి నాగరాజ్, సిల్వరి అంబదాస్, మంబిగారి రమేష్, అల్లం శీను, చిన్న, నీరుడి శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు మంగళవారం జిల్లా పరిధిలో పలు ఆరోగ్య కార్యక్రమాలను సందర్శించి పరిశీలించారు. మొదటగా పిహెచ్ సి తిరుమలాయపాలెం ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న హెచ్ పివి టీకా కార్యక్రమం అమలును పరిశీలించారు. టీకా తీసుకునే బాలికలు వయస్సు ధృవీకరణ పత్రాలు తీసుకువచ్చారా, తల్లిదండ్రులు వారితో పాటు వచ్చారా, టీకా తీసుకున్న తర్వాత 30 నిమిషాలు పరిశీలనలో ఉంచుతున్నారా, అలాగే టీకా తీసుకునే ముందు ఆహారం తీసుకున్నారా అనే విషయాలను పరిశీలించారు. అలాగే 99 రోజుల కార్యక్రమం నివేదికలు, ఓడికే టూల్ కిట్, హెచ్ ఎం ఐఎస్ నమోదు, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం, హెచ్ పి వి టీకా పురోగతి, ఈ -ఆరోగ్యం నాలుగు మాడ్యూల్స్ అమలును పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం పిహెచ్ సి సుబ్లేడ్ ను సందర్శించి నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల ఆశా దినోత్సవ అంశం పై ఆశా కార్యకర్తలతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచడం, శిశు మరణాలను తగ్గించడం కోసం ఆశా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమం లో ఆశా కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి గ్రామం లో నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశం లో పాల్గొని జీవనశైలి సంబంధిత వ్యాధులు గురించి వివరించారు. ప్రస్తుతం ప్రజల్లో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. అసమతుల ఆహారం, వ్యాయామం లేకపోవడం, ధూమపానం, మద్యం సేవించడం వంటి అలవాట్లు ఈ వ్యాధులకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, ఆరోగ్య పరీక్షలు పై అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అలాగే "పరిశుభ్రతే దైవం" అనే భావనతో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ను గ్రామాలలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా జల్లెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. విద్యార్థులు సమయపాలనతో చదవడం, ప్రతిరోజూ పునశ్చరణ చేయడం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం, ఒత్తిడికి లోనుకాకుండా చదువుపై దృష్టి పెట్టడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి పౌష్టికాహారం తీసుకోవడం, తగిన విశ్రాంతి తీసుకోవడం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు డాక్టర్ రామారావు ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్న లాప్రోస్కోపిక్ సర్జరీలు

### జిల్లా సూపర్డెంట్ డాక్టర్ కె శ్రీధర్



మంథని/పెద్దపల్లి, మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : పెద్దపల్లి జిల్లా బొశీపల్లి కి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది మరియు అదే విధం గా మంచిర్యాల కి చెందిన 40 సంవత్సరాల ఒక వ్యక్తి కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ నెల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గడం కోసం 3 వారాలు మందులు ఇవ్వడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గిన తరువాత ఈ రోజు ఇద్దరు పేషెంట్ లకు అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పెద్దపల్లి కి చెందిన 33 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గర్భాశయం రెండు భాగాలుగా ఉండడం గమనించారు. ఒక భాగం లో మరియు అటు వైపు గర్భాశయ నాళం లో ఎన్డోమెట్రియోసిస్ అనే వ్యాధి ఉందని గుర్తించి చెడిపోయిన భాగాన్ని తొలగించడం జరిగింది. ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ను కలవవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ , ఆర్ ఏం ఓ ను నేరుగా సూపరింటెండెంట్ ను సంప్రదిశీచగలరు. ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

## మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### తలకొండపల్లి, గట్టు ఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ శిబిరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి ప్రాథమిక కేంద్రం డాక్టర్ స్నేహ లత



(జర్నలిస్ట్ ఫైల్) : తలకొండపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలకొండపల్లి లో మెగా హెల్త్ క్యాంప్ డాక్టర్ స్నేహ లత ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామాల అభివృద్ధి భాగంగా ప్రజా సమస్యలపై అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తలకొండపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరతను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరలోనే ఇక్కడ 30 పడకల ఆస్పత్రి కి మంజూరైయ్యే విధంగా ఆరోగ్య శాఖ మంత్రినీ కోరానని, గ్రామాలలో పారిశుద్ధ్యం ఆరోగ్య, విద్య, మొదలగు అంశాలపై సంబంధిత అధికారులకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రాంతం బిడ్డని కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధి కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ మండలం ప్రజలందరూ మెగా హెల్త్ క్యాంప్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ పి, సిరి చందన్ గైనకాజీస్ట్, డాక్టర్ ఏ సౌందర్య చిన్న పిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ సరయు లాస్య రెడ్డి, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్ డెంటల్ పండ్లు, డాక్టర్ శ్రావ్య జనరల్, మెడికల్, తో పాటు ప్రతి ఒక్క వైద్య నిపుణులు ఉంటారు కాబట్టి మండలంలోని ప్రతి గ్రామాల ప్రజలు మెగా హెల్త్ క్యాంప్ ని సద్వినియోగం తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్ సి ఓ కృష్ణారెడ్డి,ఉప డి ఎం హెచ్ ఓ లలిత. పేద ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, సిస్టర్స్, రోగులకు సరైన చికిత్స చేయాలని, నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర సిసి రోడ్డు వెయ్యాలని, ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డుకు సీసీ వేయాలనిఎమ్మెల్యేకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ,చాప్ల నాయక్, అమంగల్ సీఐ,తలకొండపల్లి ఎస్సై,ఏఎంసి వైస్ చెర్మన్ భాస్కర్,డోకూరు ప్రభాకర్ రెడ్డి, యాట నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి,చెర్ల వెంకట్ రెడ్డి,అజీమ్, రవీందర్,మోహన్ రెడ్డి,గుజ్జల మహేష్,అశోక్, అజీజ్, కోటేశ్వర్, విటల్, మల్లేష్,జంగారెడ్డి, రఘు రాములు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.






## గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేల వర్క్‌షాప్ కార్యక్రమం



సదాశివపేట మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కే. మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలను సమర్థంగా ప్రస్తావించే విధానం, ప్రభుత్వ విధానాలపై పార్టీ తరపున తీసుకోవాల్సిన వైఖరి గురించి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసింది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు పార్టీ విధానాలను సమర్థంగా ప్రతిపాదించాలని నాయకత్వం సూచించింది. కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేత..



సికింద్రాబాద్ మార్చి 11 (జర్నలిస్ట్ ఫైల్) : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోనిఎంబీబీఎస్‌చదివే విద్యార్థులకు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి వైద్య విద్యకు అయ్యే ఫీజును ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు.

**15 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేషరు**

**దాదాపు 10 లక్ష రూపాయల చెక్కులురి**

దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మాట్లాడుతూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ దీ=నా పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,చర్లపల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యస్.బి.ఐ.టి. లో ప్రారంభమైన 5 రోజుల ఏ.ఐ. వర్క్‌షాప్



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : విద్యా, ఉపాధి రంగాలలో ఏ.ఐ. ద్వారా శిక్షణను పొందే విధానాలపై తమ కళాశాలలో 5 రోజుల వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగానికి సిద్ధమవుతున్న విద్యార్థులు స్మార్ట్‌వేలో అభ్యసించాలని కోరారు. టెక్నికల్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెంపొందించడానికి కృతిమ మేధ ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కె.ఎల్. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ కరీమున్నీసా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. శిక్షణకు సంబంధించి ఎప్పుడైనా, ఎక్కడైనా నేర్చుకునే సౌలభ్యం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా కలుగుతుందని డాక్టర్ కరీమున్నీసా తెలిపారు. కృతిమ మేధను ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో అనుసంధానిచడం ద్వారా క్రిటికల్ థింకింగ్, అతిక్లిష్టమైన ప్రశ్నలకు పరిష్కారం, డీబగ్గింగ్ ఆప్టిమైజ్డ్ సొల్యూషన్స్‌ను అందిస్తుందని తెలిపారు. ఏ.ఐ. తో శిక్షణను అందించడంలో ఛాట్ జిపిటి, గిట్‌హబ్, కో పైలట్ వంటి టూల్స్‌ను ఉపయోగించవచ్చని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కోడింగ్‌కు ప్రత్యేకించి లీట్‌కోడ్, హ్యాకర్‌ర్యాంక్, కోడ్‌చెఫ్ వంటి సాధనాలను వినియోగించుకోవాలని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఏ.ఐ. అనుసంధానమైన కోడింగ్ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు గుర్తింపు, సర్టిఫికేట్స్, బ్యాడ్జస్ వంటివి సాధించగలరని, వారి ప్రతిభ ఆన్‌లైన్‌లో వివిధ కంపెనీలవారికి అందుబాటులో ఉంటుందని తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ సయ్యద్ కరీమున్నీసాను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. విభాగపు అధిపతి డాక్టర్ సుప్రియామీనన్, సి.యస్.ఈ. (ఏ.ఐ.యమ్.ఎల్) విభాగపు అధిపతి డాక్టర్ కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్ కార్మికుల తొలగింపులు నిలిపివేయాలి : సీఐటీయూ

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** వైద్య, ఆరోగ్యశాఖలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను 50 సంవత్సరాలు నిండాయనే కారణంతో తొలగించడం చట్టవిరుద్ధమని సీఐటీయూ రాష్ట్ర కమిటీ విమర్శించింది. కార్మికులను వెంటనే తిరిగి విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.వి. నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. తమను కొనసాగించాలని కోరుతూ నిరవధిక దీక్షలు చేస్తున్న శానిటేషన్ కార్మికులపై అనంతపురం, కడప జిల్లాల్లో పోలీసులు నిర్బంధం విధించి దీక్షలను భగ్నం చేయడాన్ని వారు ఖండించారు. చట్టప్రకారం కార్మికులను 58 సంవత్సరాల వయస్సు నిండే వరకు కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 60 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు నిర్ణయించగా, శానిటేషన్ కార్మికులను మాత్రం 50 సంవత్సరాలకే తొలగించడం అన్యాయమని విమర్శించారు. వైద్య, ఆరోగ్యశాఖలో సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను కొనసాగించడంతో పాటు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సూపర్‌వైజర్లను డిగ్రీ లేదనే కారణంతో తొలగించే చర్యలను కూడా వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.

## 19న విజయవాడలో తెలుగుజాతి పరిరక్షణ సమితి ఆవిర్భావం



○ హైకోర్టున్యాయవాది అన్నాబత్తుని సదాశివరావు

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** తెలుగు జాతి పరిరక్షణ సమితి తెలువారందరి కోసమని, సంస్థ నూతన ఆవిర్భావ దినోత్సవ వేడుకను, ఈనెల 19వ తేదీ, ఉగాది వేళ విజయవాడలో నిర్వహిస్తున్నట్లు, హైకోర్టు న్యాయవాది, తెలుగుజాతి పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నాబత్తుని సదాశివరావు పేర్కొన్నారు. స్థానిక నందులపేటలోని ఈటీ కావలనీలోగల సదాశివరావు కార్యాలయంలొబుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ సమితి వ్యవస్థాపక అద్యక్షులు, హైకోర్టు న్యాయవాది అన్నాబత్తుని సదాశివరావు కార్యక్రమ ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం సదాశివరావు మీడియాతొ మాట్లాడుతు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఏకం చేసే వేదికగా పరిరక్షణ సమితి నిలుస్తుందని చెప్పారు. ఆవిర్భావ సభా కార్యక్రమానికి 14 రాష్ట్రాలకు చెందిన తెలుగు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలుగు జాతి పరిరక్షణ సమితి ద్వారా తెలుగువారి సంక్షేమానికి కృషి చేయనున్నట్లు సదాశివరావు చెప్పారు. విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన మందిరంలో ఈనెల19వ తేదీ సాయంత్రం జరిగే ఆవిర్భావ వేడుకలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈసమావేశంలొ డాక్టర్ బాలరాజు, రవీంద్రబాబు, శ్రీనివాసు, సుబ్రహ్మణ్యం, హనుమతరాజు, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న వారిపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 133 మందిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో 58 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, మరో 60 మందిపై పెట్టి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల పాదచారులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలను నివారించేందుకు జిల్లాలో కట్టుదిట్టమైన పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు తరచూ ప్రత్యేక రైడ్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా సహకరించాలని పోలీసు అధికారులు కోరారు.

# అంగన్‌వాడీల బలోపేతానికి ప్రత్యేక కృషి

○ చిన్నారులకు ప్రాథమి విద్య, గర్భిణులు, బాలింతల ఆరోగ్యమే లక్ష్యం

○ జనాభాకు అనుకూలంగా అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు

○ అంగన్వాడిలను రోడ్డున పడేసిన వైసీపీ పాలకులు

○ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** అంగన్వాడి వ్యవస్థ బలోపేతానికి కోటపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని కొబ్బరికాయల సాంబయ్య కాలనీ లో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.. చిన్నారులకు ప్రాథమిక విద్యతోపాటు బాలింతలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ ప్రధానంగా పని చేస్తున్నామన్నారు. నిరుపేదలు ఎక్కువగా ఉన్న కాలనీల్లో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అంగన్వాడీలకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కో-ఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు అందించామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరిగిందని, ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. దీని కోసం 2025 బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించామని, అంగన్వాడీ సెంటర్ కు టీవీ, మంచి నీరు, టాయిలెట్ సౌకర్యం కల్పించామని అన్నారు, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు, నాణ్యమైన వంట సామగ్రి అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే ప్రస్తుత కూటమి పాలనలో అంగన్వాడీల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.

# గుంటూరు నగరంలో డ్రైన్లలో చెత్త వేస్తే ఫైన్ తప్పదు

○ నగర కమిషనర్ హెచ్చరిక



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, డ్రెయిన్లలో చెత్త వేస్తె భారీ ఫైన్ తప్పదని, గుర్తించిన ప్రాంతాల్లో 24 గంటల పర్యవేక్షణకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం యాదవ బజార్, అలీ నగర్, మల్లయ్యలింగం నగర్, పాత గుంటూరు మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి ప్రజారోగ్య కార్మికులు ఇంటింటి చెత్త సేకరణకు వస్తున్నారని, కమర్షియల్ సంస్థలు, టిఫిన్ బండ్ల నుండి వ్యర్థాల సేకరణకు ఏజెన్సీలు ఉన్నపటికీ కొందరు నిర్లక్ష్యంగా రోడ్ల మీద, డ్రైన్లలో వ్యర్థాలు వేస్తున్నారన్నారు. ప్రజారోగ్య దృష్ట్యా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే గార్బేజ్ వల్నర్బుల్ పాయింట్స్ ని గ్రీనరీ పాయింట్స్ మొక్కలు నాటి అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు తమ పరిధిలో నూరు శాతం చెత్త సేకరణ జరిగేలా, మధ్యాహ్నం డ్రైన్లలో పూడిక తీసే గ్యాంగ్ వర్క్‌ని పిన్ పాయింట్ ప్రోగ్రాం మేరకు చేపట్టాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో హోమ్, క్లస్టర్ కంపోస్ట్ ని ప్రోత్సహించాలన్నారు. బయాలజిస్ట్ తో మాట్లాడుతూ అర్బన్ పరిధిలో యాంటీ మలేరియా యాక్టివిటీస్ పక్కాగా జరగాలన్నారు. పట్టణ ప్రణాళిక కార్యదర్శులతో మాట్లాడుతూ నక్ష కార్యక్రమం వారం రోజుల్లో పూర్తీ చేయాలన్నారు. ఆస్తి పన్నువసూళ్ల వివరాలను ఆర్ఐ, అడ్మిన్ కార్యదర్శులను అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ మార్చి 2వ వారం కూడా గడుస్తున్నందున పన్ను వసూళ్లలో వేగం పెరగాలన్నారు. పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు ట్యాప్ డిస్ కనెక్షన్, పెద్ద మొత్తం లోని బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి, సీజ్ కి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నీటి కుళాయి, మీటర్ చార్జీల వసూళ్లు నామమాత్రంగానే ఉన్నాయని, అడ్మిన్ లు పూర్తి స్థాయిలో విధుల్లో ఉండి, సచివాలయం పరిధిలో నూరు శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా కృషి చేయాలన్నారు. వార్డ్ ల వారీగా అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

పర్యటనలో డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్ మీరావలి, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈ(ఇంచార్జి) కళ్యాణరావు, ఎస్ఎస్ అయూబ్ ఖాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులకు పక్షవాతం గుర్తింపు-చికిత్సపై శిక్షణ కార్యక్రమం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో వైద్యాధికారులకు పక్షవాతం గుర్తింపు , చికిత్సపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా పక్షవాతం సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

పక్షవాతం ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, దీర్ఘకాలిక వికలాంగత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా గుర్తించబడింది. ఇందులో ఎక్కువగా కనిపించే ఇస్కీమిక్ స్ట్రోక్. దీనికి రక్త గడ్డలను కరిగించే థ్రోంబోలిటిక్ చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ, ఈ చికిత్సను లక్షణాలు ప్రారంభమైన మొదటి 4½ గంటలలోపు అందించడం అత్యంత కీలకమని నిపుణులు పేర్కొన్నారు.

సాధారణంగా ఉపయోగించే టెనెక్టెప్లేస్ అనే థ్రోంబోలిటిక్ ఔషధాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందిస్తోంది. ఈ చికిత్స ప్రయోజనం రోగులకు అందాలంటే పక్షవాతం లక్షణాలను తొందరగా గుర్తించి, రోగులను తగిన వైద్యసదుపాయాలు ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించే సమర్థవంతమైన స్ట్రోక్ కేర్ పాత్‌వే అవసరమని అధికారులు తెలిపారు.

ఈ నేపథ్యంలో ఇండియన్ పక్షవాతం అసోసియేషన్, నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో గుంటూరు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ మాడ్యూల్స్ ప్రారంభించింది. జిల్లాలో స్ట్రోక్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది మొదటి అడుగు అని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపు, ఆరోగ్య కార్యకర్తలు మరియు పారామెడిక్స్‌కు శిక్షణ, సీటీ స్కాన్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రత్యేక స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు, శిక్షణ పొందిన స్ట్రోక్ కేర్ బృందాల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ పక్షవాతం అసోసియేషన్ అధ్యక్షురాలు డా. విజయ ఆక్యూట్ బ్రెయిన్ పక్షవాతం గుర్తింపు , నిర్వహణ విధానాలను పవర్ పాయింట్ ప్రదర్శనతో పాటు కేసు ఉదాహరణల ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్సిడి జాయింట్ డైరెక్టర్ డా. కె. నరసింగరావు, స్టేట్ ఎన్సిడి-డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డా. రాఘవేంద్ర పటేల్, స్టేట్ ఎన్సిడి నోడల్ ఆఫీసర్ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డా. స్వప్న, గుంటూరు జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో డా. అన్నపూర్ణ, డిస్ట్రిక్ట్ ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రోహిణి రత్నశ్రీ, డిస్ట్రిక్ట్ ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ గిరిధర్ కుమార్, తెనాలి జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. టి. సౌభాగ్యవాణి, ఎన్ సి డి స్టాఫ్ నర్స్ ఎస్.కే. సత్తార్ పాల్గొన్నారు.

## గృహ అవసర గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు



○ జాయింట్ కలెక్టర్ వెల్లడి

○ 66 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** గృహ అవసర గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గృహావసర వినియోగానికి ఉద్దేశించిన ఎల్.పి.జీ సిలిండర్ల సరఫరాలో అంతరాయం కలుగుతుందని సోషల్ మీడియాలో వార్తలు వ్యాపిస్తున్న నేపథ్యంలో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు జిల్లాలో అన్ని గ్యాస్ ఏజెన్సీల ద్వారా గృహావసరాలకు వినియోగించు సిలిండర్లకు ఎటువంటి కొరతలేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

కొంత మంది వినియోగదారులు గ్యాస్ సరఫరాలో జాప్యము జరుగుతుందనే భావనతో అవసరం లేకున్నా గ్యాస్ రీఫిల్ కు ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం జరుగుతోందని, ఆయిల్ కంపెనీలు ఒక్కగ్యాస్ సిలిండర్ ఉన్నవారికి బుకింగ్ కు కనీస గడువు 21 రోజులు గాను, డబుల్ సిలిండర్ ఉన్నవారికి 30 రోజులు గడువు నిబంధన విధించిన సంగతిని గుర్తు చేశారు. దీనికి విరుద్ధంగా గ్యాస్ ఆన్లైన్ బుకింగ్ జరగదన్నారు. గృహావసర వినియోగానికి ఉద్దేశించిన ఎల్.పి.జీ సిలిండర్లు దుర్వినియోగం కాకూడదని, ఓ.టి.పి ఆధారిత ధ్రువీకరణ ద్వారా జరుగుతుందని చెప్పారు. కమర్షియల్ సిలిండర్లను ఆసుపత్రులకు, హాస్టళ్ళకు, ప్రభుత్వ సేవలు వంటి అత్యవసర రంగాలకు సరఫరా కొనసాగుతుందని తెలిపారు.

**66 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్**

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బుధవారం గుంటూరు నగరంలో పౌర సరఫరాల సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించగా, కొన్ని వ్యాపార సంస్థలలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గమనించి ఆయా సంస్థలు నుండి 66 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీన పరుచుకొని వారిపై 14 6-ఏ కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. హోటళ్ళలో గాని, ఇతర వ్యాపార అవసరాలకు గాని, గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.2 కేజీ) వాడరాదని, ఎవరైనా వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## దళితుల కుటుంబాలకు తీరని అన్యాయం



○ దళితుల పట్ల అధికారులు చిన్నచూపు!


○ 12 రోజు బ్రహ్మంగారిమఠం మండలంలోని రిలే నిరాహార దీక్షలు

**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):** బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని దళిత కుటుంబాలలో తీరని అన్యాయం జరిగిందని గత నెల 5 6 తేదీన ఇద్దరు మాదిగ యువకులపై జరిగిన జంట హత్యలను ఇంతవరకు అధికారులు నిగ్గు తెల్చకపోవడం తెలుసుకపోవడం దళితులకు జరిగిన అన్యాయంలో కనీసం ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ ఖండించకపోవడం బాధాకరమని ముమ్మాటికి నా కుమారుని హత్యానాన్ని సరోజినమ్మ జయన్న కుటుంబ సభ్యులు ఖండిస్తూ దీక్ష కొనసాగుతున్నది. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి అందులో భాగంగానే కోడూరు సతీష్ తల్లిదండ్రులు దీక్షలు పాల్గొన్నారు.

ఈ దీక్షలకు సంఘీభావం తెలిపి వారికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల తో కలిసి వారిఆధ్వర్యంతో 12వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు, ఎర్రంపల్లి జ్ఞానేశ్వర్ రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల 5 6 తేదీలను ఇద్దరు దళిత యువకులు తెలుగు గంగ కాలవల్లో శవాల తేలడంతో బాధిత కుటుంబ రోడ్డును పన్నాయని వారి కుటుంబాలకు అండదండలు ఎంఆర్పీఎస్ ఎప్పటికీ ఉంటుందని దళిత కుటుంబాలకు అన్యాయం జరిగిన ఇంతవరకు వారికి న్యాయం జరగకపోవడం బాధాకరమని ప్రాంత ప్రజా ప్రతినిధులు అధికారులు దళితుల పట్ల చిన్నచూపు చూడడం సరికాదని ఇప్పటికైనా నిజాన్ని నిగ్గు తేల్చాలని దళిత కుటుంబాల న్యాయం జరిగే విధంగా చూడాలని ఎమ్మార్పీఎస్ గా ఆకాంక్షిస్తున్నామన్నారు.

లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వారికి సభ్యులకు అండగా నిలుస్తూ, ముడమాల గ్రామానికి చెందిన సతీష్ తల్లిదండ్రులు సరోజినమ్మ, జయన్న, చంద్ర,, తెల్లయ్య, శేషయ్య, ఓబులేసు కూర్చున్నవారు సంఘీభావం తెలిపిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ చలపతి పుల్లయ్య చెన్నయ్య, మండల ఎంఎస్పి, అధ్యక్షులు సగిలి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రాయుడు రామాంజనేయులు మాదిగ ఓబయ్య రవిబాబు గురు ప్రసాద్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి కింద 39 లక్షల నిధులు మంజూరు




**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్):** మైదుకూరు నియోజవకవర్గానికి చెందిన 45 కుటుంబాలకి 39,33,218/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 45 బాధిత కుటుంబాలకు సీఎం సహాయక నిధి కింద ప్రొద్దుటూరు తన క్యాంప్ కార్యాలయం నందు మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ భాదితులకు అందజేశారు..

# వినూత్న సాగు పద్ధతులతోనే రైతులకు గరిష్ట లాభాలు

○ జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి వెల్లడి

○ వల్లభాపురంలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన విజయవంతం





**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను అందిపుచ్చుకుంటూ, వినూత్న సాగు పద్ధతులను అవలంబించినప్పుడే రైతులకు గరిష్ట లాభాలు చేకూరుతాయని గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని విజ్ఞాన్ వ్యవసాయ మరియు సాంకేతిక సంస్థ, గుంటూరు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం వల్లభాపురంలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న రాయితీలు, కిసాన్ డ్రోన్లు, మరియు సాయిల్ హెల్త్ కార్డ్ వంటి పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత నీటి యాజమాన్యం, స్మార్ట్ అగ్రికల్చర్ వంటి పద్ధతులు భవిష్యత్తులో వ్యవసాయ కూలీల కొరతను అధిగమించడానికి తోడ్పడతాయని పేర్కన్నారు. విద్యార్థులు రైతులతో కలిసి పనిచేయడం వల్ల అటు శాస్త్రీయ విజ్ఞానం, ఇటు ఆచరణాత్మక అనుభవం రెండూ కలిసి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాయని ఆమె వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న రాయితీలు, పథకాలను రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థులు రైతులతో కలిసి పనిచేయడం వల్ల అటు శాస్త్రీయ విజ్ఞానం, ఇటు ఆచరణాత్మక అనుభవం రెండూ కలిసి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత నీటి యాజమాన్యం, స్మార్ట్ అగ్రికల్చర్ వంటి పద్ధతులు భవిష్యత్తులో వ్యవసాయ కూలీల కొరతను అధిగమించడానికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం నేక సవాళ్లను ఎదుర్కొంటోందని, రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని రైతు సదస్సులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణ కిషోర్ ఉద్ఘాటించారు. రైతులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను గమనించి వ్యవసాయ సలహాలను పాటించాలని సూచించారు.

భూసార పరీక్షలు, డ్రోన్ల వినియోగం, మరియు మొబైల్ ఆధారిత వ్యవసాయ యాప్‌ల ద్వారా వ్యవసాయ ఖర్చు తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించడం వల్ల అధిక దిగుబడి రావడమే కాకుండా రైతు ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన మోడళ్లను రైతులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అమలు చేయాలని ఆకాంక్షించారు.

**పంటలపై అవగాహన కార్యక్రమం**

సదస్సులో భాగంగా పంటలలో వచ్చే పురుగులు, వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు చార్టుల ద్వారా ప్రజెంటేషన్లు అందించారు. ముఖ్యంగా మొక్కజొన్నలో ఫాల్ ఆర్మీ వార్మ్ పురుగు గుర్తింపు, నివారణ పద్ధతులు, జొన్న పంటలో అఫిడ్స్ వల్ల కలిగే నష్టం మరియు నియంత్రణ మార్గాలు వివరించారు. అలాగే అరటి పంటలో పనామా విల్ట్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, పసుపు పంటలో రైజోమ్ రాట్ వ్యాధి లక్షణాలు, నియంత్రణ పద్ధతులు, మొక్కజొన్నలో స్టెమ్ బోరర్ పురుగు నివారణకు ఆధునిక పద్ధతులపై రైతులకు సమాచారం అందించారు.

**సాంకేతిక మోడళ్ల ప్రదర్శన**

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించేందుకు విద్యార్థులు పలు సాంకేతిక మోడళ్లను ప్రదర్శించారు. వ్యవసాయంలో ఐవోటీ వినియోగం, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, అగ్రి టూరిజం ద్వారా గ్రామీణాభివృద్ధి, మైక్రో గ్రీన్స్ ఉత్పత్తి విధానం మరియు పోషక విలువలు, ఐవోటీ ఆధారిత సూక్ష్మ సాగునీటి వ్యవస్థ, టమాటో మరియు మొరింగ ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తులపై వివరించారు.

**వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన**

కార్యక్రమంలో విద్యార్థులు పలు వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. ముఖ్యంగా పసుపు వివిధ రకాలు, అక్రోట (అరెకానట్), నల్ల మిరియాలను ప్రదర్శించి వాటి మార్కెట్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు - రైతుల మధ్య పరస్పర సహకారం, అనుబంధాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషించింది.

కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ప్రతినిధులు మరియు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్. విజయ్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## అరణ్ములలో బీజేపీ బలోపేతంపై యువమోర్చాతో జయప్రకాష్ సమావేశం



నేషనల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్) : రానున్న కేరళం అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పథనంతిట్ట జిల్లాలోని అరణ్ముల అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతంపై పార్టీ నాయకులు దృష్టి సారించారు. అరణ్ముల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వల్లూరు జయప్రకాశ్ నారాయణ బుధవారం పతనంతిట్ట జిల్లా బీజేపీ కార్యాలయంలో యువమోర్చా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యత లక్ష్యాలతో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. యువతే దేశ భవిష్యత్తని పేర్కొంటూ సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న యువత సాధికారత, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కోసం తీసుకొచ్చిన పథకాలను నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత బీజేపీ యువమోర్చా నాయకులపై ఉందన్నారు. కేరళంలో బీజేపీకి పెరుగుతున్న ప్రజాభిమానం పార్టీకి బలమైన పునాదిగా మారుతోందని పేర్కొన్నారు.

అరణ్ముల నియోజకవర్గంలో ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తే పార్టీపై విశ్వాసం మరింత పెరుగుతుందని చెప్పారు.

యువమోర్చా నాయకులు సామాజిక మాధ్యమాలు, ప్రజా సమావేశాలు, సేవా కార్యక్రమాల ద్వారా యువతను చైతన్యపరచాలని సూచించారు. దేశభక్తి, అభివృద్ధి, పారదర్శక పాలన వంటి బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి పార్టీ విస్తరణకు కృషి చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శులు అజుల్ అ-రవింద్, అమరనాథ్, జిల్లా కార్యదర్శి హరికృష్ణన్, జిల్లా కోశాధికారి అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) : ద్వారకానగర్‌లోని ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్‌లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బుధవారం ప్రత్యేక సభ నిర్వహించారు. కార్యక్రమానికి సిందే బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్వేజనా సుఖినోభవంతు కన్వీనర్ రేఖా కృష్ణార్జునరావు, అఖిల భారత శరీర-అవయవ దాతల సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ కొండవీటి నర్మద, నిర్మల ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్. జార్జ్ పాల్గొన్నారు. మాస్టర్ రేఖా నిత్విక్ గౌతమ్ విద్యార్థులతో మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు చేసిన విశేష సేవలను వివరించారు. మహనీయుల స్ఫూర్తిదాయక సందేశాలను విద్యార్థులతో పంచుకొని విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, నిర్వాహకులు గౌతమ్ ప్రతిభను అభినందించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు చెప్పినా....ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరు మారదా?

- పేషెంట్ల పట్ల ఇంత నిర్లక్ష్యం ఏంటి?
- ఏలూరులో శిశువు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి
- ఏలూరు ఆర్.ఎం.ఓ కు మంత్రి సారథి సీరియస్ వార్నింగ్
- ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై మంత్రి పార్థసారథి సీరియస్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి సీరియస్ అయ్యారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో బిజీబిజీగా ఉన్న మంత్రికి ఏలూరు జీజీహెచ్ లో జరిగిన విషయం తెలిసిన వెంటనే ఘటనపై ఆరాతీశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని, పేషెంట్లను జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ పై మండిపడ్డారు. తాజాగా నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన మహిళ నాగలక్ష్మి డెలివరీ నిమిత్తం ఏలూరు జీజీహెచ్ లో చేరారు. నాగలక్ష్మికి డెలివరీ చేయాల్సిన డాక్టర్ అధియా డెలివరీ డేట్ ఇంకా రాలేదనే కారణంతో డెలివరీ ఆలస్యం చేశారని, దీంతో శిశువు మృతిచెందిందని నాగలక్ష్మి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ కు మంత్రి కొలుసు పార్థసారథి ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. శిశువు చనిపోయిన విషయాన్ని నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు చెప్పకుండా దాచి, బాధ్యత లేకుండా వెళ్లిపోవడం ఏంటని నిలదీశారు? గతంలోనూ నూజివీడు నియోజకవర్గానికి చెందిన వారి విషయంలోనూ ఏలూరు జీజీహెచ్ సిబ్బంది అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని, తనకు నివేదిక ఇచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్.ఎం.ఓ ను మంత్రి పార్థసారథి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే ఎవర్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు.

# రైతుల పేరుతో జగన్ అబద్ధాల రాజకీయాలు : మంత్రి అచ్చెన్నాయుడు

- రైతుల కష్టాలపై రాజకీయాలు చేయొద్దని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక
- రైతుల కోసం పనిచేయని వారు ఇప్పుడు విమర్శలా? అంటూ మండిపాటు
- గత ఐదేళ్లు రైతులు గుర్తుకురాలేదు... ఇప్పుడు ఈ నాటకం ఎందుకు?
- రైతన్నల పేరుతో జగన్ రాజకీయ డ్రామాలు ఇక సాగవు
- రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది - మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో వ్యవసాయం, రైతుల సమస్యలపై ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. రైతుల పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం జగన్‌కు అలవాటైపోయిందని ఆయన ఓ ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్లలో రైతు భరోసా పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పిన జగన్, తన పాలనలోనే రైతులకు ఇవ్వాల్సిన అనేక చెల్లింపులను నిలిపివేసిన విషయం ప్రజలు మరిచిపోలేదని మంత్రి అన్నారు. ఇప్పుడు అదే విషయంపై నైతిక హక్కు ఉన్నట్లు మాట్లాడటం జగన్ రాజకీయ కపటత్వానికి నిదర్శనమన్నారు. రైతులకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని చెప్పారు.

గత ప్రభుత్వ కాలంలో రైతు భరోసా పేరుతో రాష్ట్రం రూ.13,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్రం నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి, కేంద్రం ఇచ్చిన రూ.6,000ను కలిపి మొత్తం రాష్ట్రం ఇచ్చినట్లుగా ప్రకటించారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000ను మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు విడతలుగా మొత్తం రూ.6,309.44 కోట్లు రైతు కుటుంబాలకు పంపిణీ చేశామని, ఈ నెల 13వ తేదీన మూడో విడత నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పంట బీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో జగన్ వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో బీమా ప్రీమియంలు చెల్లించక పోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990.06 కోట్ల ఆర్థిక భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని ఆయన వెల్లడించారు. ఇటీవల సంభవించిన తుఫాన్లకు సంబంధించి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే రూ.25 కోట్లు, రూ.34 కోట్లు, రూ.310 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొందా తుఫాన్‌కు సంబంధించిన నష్టాల సర్వే పూర్తయిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

2025-26 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సుమారు రూ.588 కోట్ల వం-కు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. 2019--24 మధ్య రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. మిర్చి, శనగ, మొక్కజొన్న, అరటి పంటల ధరల విషయంలో కూడా జగన్ రాజకీయ నాటకం ఆడుతున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, వాటిని ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రైతులకు మేలు చేశామని చెప్పుకునే జగన్ పాలనలోనే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని మంత్రి గుర్తు చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు మాట్లాడటం రాజకీయ స్వార్థమే తప్ప రైతుల పట్ల చిత్తశుద్ధి కాదన్నారు. రైతుల పేరుతో అబద్ధాల ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అసత్య ప్రచారాలకు రైతులు కూడా సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. 2014 నుండి 2019 మధ్యకాలంలో 6.58 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 5.92 లక్షల మంది రైతులకు బిందు, తుంపర సేద్యాన్ని రూ 2786 కోట్లతో అమలు చేయడం జరిగింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రూ 1984 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేశారు. ఐదు సంవత్సర కాలంలో రెండు సంవత్సరాలు 2020-22 సంవత్సరాలలో ఈ పథకం అమలను పూర్తిగా నిలిపివేశారు. అంతేకాకుండా ఈ పథకం అమలకు సంబంధించి రూ 1166 కోట్లు బకాయిలను మిగిల్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు 2.33 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 2.10 లక్షల మంది రైతులకు, మైక్రో ఇరిగేషన్ పథకాన్ని రూ 1857 కోట్లు వెచ్చించి విస్తరించడం జరిగింది . వరి పంటకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.17,000 నుంచి రూ.25,000కు కూటమి ప్రభుత్వం పెంచిందని చెప్పారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది రైతుల కుటుంబాలకు చెల్లించకుండా మిగిలిపోయిన రూ.5.67 కోట్ల నష్టపరిహారాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అదేవిధంగా మరో 214 మంది రైతుల కుటుంబాలకు రూ.14.98 కోట్ల నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉద్యానవన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు కూడా రూ.50 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని చెప్పారు. అదేవిధంగా గతంలో సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన 1.21 లక్షల మంది రైతులకు రూ.147.34 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. అ-రకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాధి వలన నష్టపోయిన 81 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.7,23,825 ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

## ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి వేడుకలు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :ఏపీ ఎన్‌జీఓ సంఘ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి వేడుకలు గుంటూరులోని ఏపీ ఎన్‌జీఓ హోంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆమనగంటి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘ చరిత్ర, నాయకుల బాధ్యతలు, ఉద్యోగుల హక్కుల సాధనలో సంఘం పోషిస్తున్న పాత్ర గురించి వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎన్‌జీఓ గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు కే. సాంబశివరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎన్‌జీఓ సంఘ వైభవాన్ని గుర్తుచేసి, సంఘ నాయకులు నిబద్ధతతో పనిచేస్తూ ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. గతంలో సంఘం సాధించిన విజయాలను కూడా ప్రస్తావించారు. జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, సమాజ అభివృద్ధిలో సంఘం పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్ సంఘ నిబద్ధత, నాయకుల క్రమశిక్షణ, సంఘ బలోపేతానికి అవసరమైన ఐక్యతపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎల్. శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కె.ఎస్. సుకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. అనిల్ కుమార్, వి. శ్రీవాణి, జిల్లా సంయుక్త కార్యదర్శులు సయ్యద్ జానీబాషా, బి. కృష్ణ కిషోర్, కె. విజయబాబు, డి. శ్రీనివాస్, కే. నరసింహారావు, ఎం. విజయలక్ష్మి, సిటీ అధ్యక్షుడు ఎస్పీఎస్ సూరి, సిటీ కార్యవర్గ సభ్యులు జీవీ కోటేశ్వరరావు, సాంబశివరావు, మురళి, శ్రీనివాసరావు, అంకమరావు, మహిళా విభాగం చైర్‌పర్సన్ షేక్ తాజునిసా, కన్వీనర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ల సమావేశంలో ఆర్టీసీ పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రశంసలు

- ఆర్టీసీ సిబ్బంది సేవలకు కితాబు
- గత ప్రభుత్వంతో పోలిస్తే ఆర్టీసీ సేవల్లో గణనీయమైన మెరుగుదల
- పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆర్టీసీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ రవాణా శాఖ మంత్రి పనితీరును ప్రశంసించారు. రాష్ట్రంలో ఆర్టీసీ సిబ్బంది సేవలు, పథకాల అమలు స్థాయి 78 శాతానికి పైగా ఉందని తెలిపారు. బస్ స్టాండ్ల సౌకర్యాలు కూడా మెరుగుపడుతున్నాయని, ప్రస్తుతం 55 శాతం సంతృప్తి స్థాయి నమోదైందని పేర్కొన్నారు.

ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తన చాలా హుందాగా ఉందని సీఎం కితాబిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆర్టీసీ సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని చెప్పారు. సమర్థవంతమైన ప్రభుత్వ మంచి పాలనకు నిదర్శనమని సీఎం పేర్కొన్నారు. ఈ అంశంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మేమున్నామంటూ టీచర్లు భరోసాగా ఉండాలి

- ఏడవ తరగతి విద్యార్థిని శివకీర్తి బలవన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికరం



చల్లపల్లి (జర్నలిస్ట్ ఫైల్): ఉపాధ్యాయులు చదువు చెప్పటంతో పాటు విద్యార్థుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ తామున్నామంటూ భరోసా ఇచ్చేలా ఉండాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ కోరారు. చల్లపల్లి కి చెందిన ఏడవ తరగతి బాలిక ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందగా బుధవారం సురేష్ బాబు బాలిక నివాసానికి వెళ్లి ఆమె తల్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పాఠశాలలో చదువుల్లో చురుకుగా ఉండే శివకీర్తి ఆత్మహత్యకు పాల్పడి మరణించడం తీవ్ర బాధాకరమని అన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులను సమన్వయం చేసుకొంటూ ఉపాధ్యాయులే ఎక్కువ బాధ్యత తీసుకొని వ్యక్తిగత సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపాలని కోరారు. విద్యార్థులు పగలంతా పాఠశాలలోనే ఎక్కువ సమయం ఉంటారని అన్నారు. విద్యార్థులకు చదువు చెప్పడంతో పాటు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో మమేకమై వారి వ్యక్తిగత సమస్యల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం,కుటుంబ సభ్యులను పిలిచి మాట్లాడడం చేయాలన్నారు.

బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై పూర్తి విచారణ చేయాలని పోలీసు అధికారులను కోరారు. బాలిక తల్లి పారిశుధ్య కార్మికురాలు దేవిప్రియతో పాటు,కుటుంబ సభ్యులను సురేష్ బాబు ఓదార్చి ధైర్యం చెప్పారు.

## గ్రామ, వార్డు ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం (ఏఏఎస్) ద్వారా స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ తక్షణమే అమలు చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ జాని పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి వరకు సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు కీలక సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు, డేటా సేకరణ, ఫీల్డ్ పనులు, ప్రజా సేవలు వంటి అనేక బాధ్యతలను ఒకేసారి నిర్వహిస్తూ ఉద్యోగులు అధిక పనిభారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు న్యాయంగా రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు ఒకే క్యాడర్లో ఆరు సంవత్సరాలు పూర్తి చేసిన వారికి ఏఏఎస్ ద్వారా స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ కల్పించడం అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ ఈ సౌకర్యాలు కల్పిస్తే వారి పనితీరు మరింత మెరుగవడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## కావూరి సాంబశివరావు మృతి పట్ల బీజేపీ సంతాపం

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) : మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ నాయకుడు కావూరి సాంబశివరావు మృతి పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సాంబశివరావు ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ ప్రజాసేవకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు.

రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన ప్రజా సమస్యలపై పార్లమెంటులోపల, బయట తన గళాన్ని వినిపిస్తూ ప్రజల తరఫున పోరాడారని తెలిపారు.

సాంబశివరావు మృతి రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోడీ స్ఫూర్తితో స్వదేశీ మెడ్‌టెక్ విప్లవం

- ఎస్3వీ సరికొత్త వైద్య పరికరాల ఆవిష్కరణలు
- సామాన్యులకు తక్కువ ధరకే ఆధునిక చికిత్సలు అందుబాటులోకి
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్): భారతీయ మెడికల్ టెక్నాలజీ (మెడ్‌టెక్) రంగం అంతర్జాతీయ స్థాయిలో తన సత్తాను చాటుకుంటోందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తెలిపారు. బుధవారం మైసూర్‌లోని ఎస్3వీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో నిర్వహించిన హార్ట్ వాల్వ్ థెరపీపై అధ్యయన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసూర్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్3వీ వాస్కులర్ టెక్నాలజీస్ గుండె మరియు మెదడు సంబంధిత అత్యవసర చికిత్సల కోసం స్వదేశీ సాంకేతికతతో పరికరాలను అభివృద్ధి చేస్తూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు.

**పక్షవాతం చికిత్సలో కొత్త మైలురాయి**

మెదడులోని రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల వచ్చే ఇస్కీమిక్ స్ట్రోక్ చికిత్స కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ మెకానికల్ థ్రాంబెక్టమీ కిట్ ను ఎస్3వీ సంస్థ అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆర్థిక సహకారం అందించింది. ఇప్పటివరకు విదేశాల నుంచి అధిక ఖర్చుతో దిగుమతి చేసుకుంటున్న ఈ పరికరాలు భవిష్యత్తులో తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

**మైసూర్‌లో భారీ పెట్టుబడులు**

ఎస్3వీ సంస్థ మైసూర్ సమీపంలోని ఇమ్మావు ప్రాంతంలో సుమారు రూ.48 కోట్ల పెట్టుబడితో రెండో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం ద్వారా దాదాపు 170 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇప్పటికే హూటగల్లి ప్రాంతంలో రూ.70 కోట్లతో మొదటి సమీకృత తయారీ కేంద్రాన్ని సంస్థ ప్రారంభించింది.

**అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ వాల్వ్**

భారతీయ సంస్థ మెరిల్ లైఫ్ సైన్సెస్ అభివృద్ధి చేసిన 'మైవాల్' హార్ట్ వాల్వ్ అంతర్జాతీయ మార్కెట్లో మంచి గుర్తింపు పొందుతోంది. ఇటీవల లండన్‌లో జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సులో వెల్లడైన ఫలితాల ప్రకారం, అమెరికా సంస్థలైన ఎడ్వర్డ్స్ లైఫ్ సైన్సెస్, మెడ్‌ట్రానిక్ తయారు చేసిన వాల్వ్‌లతో సమానమైన ఫలితాలను మైవాల్ చూపినట్లు వెల్లడైంది.

**సామాన్యులకు అందుబాటులో ఆధునిక వైద్యం**

గుండె రక్తనాళాల అడ్డంకులను తొలగించేందుకు ఉపయోగించే పీటీసీఏ బెలూన్ కాథెటర్లు కూడా ఎస్3వీ సంస్థ భారత్‌లోనే తయారు చేస్తోంది. ఈ పరికరాలను ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా సామాన్యులకు తక్కువ ఖర్చుతో అందించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని మాధవ్ పేర్కొన్నారు.

**'మేక్ ఇన్ ఇండియా'కు బలం**

ఈ సందర్భంగా ఎస్3వీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.జి. విజయ గోపాల్ మాట్లాడుతూ, "మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో ప్రపంచ స్థాయి నాణ్యత కలిగిన వైద్య పరికరాలను భారత్‌లోనే తయారు చేసి విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్నాం. కొత్త తయారీ కేంద్రం ద్వారా పరికరాలతో పాటు వాటి తయారీకి అవసరమైన ముడి పదార్థాలను కూడా దేశంలోనే ఉత్పత్తి చేయనున్నాం" అని తెలిపారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467